
సూర్య

www.suryaa.com

ఆదివారం

22.10.2023


## విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం

## పైడితల్లి అమ్మవారి

# సిరిమానోత్సవం

## చైర్మన్‌తో ముఖాముఖి



**ఇస్రో శాస్త్ర వేత్తలు ప్రతిష్టాత్మకంగా చేపట్టినగగన్‌యాన్ ప్రయోగం చివరి క్షణంలో ఆగిపోయింది. గగన్‌యాన్ మిషన్ టీవీ డీ1లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని తెలుస్తోంది. ఎందుకలా? మీరేం చెప్తారు.**

**– జి. విజయసాయి భాస్కర్, హైదరాబాద్**

నిజమే భాస్కర్ గారూ ... గగన్‌యాన్ ప్రయోగంలో జస్ట్ నాలుగు సెకండ్ల ముందు సాంకేతిక లోపాన్ని గుర్తించారు ఇస్రో శాస్త్రవేత్తలు. దాంతో ప్రయోగాన్ని హెూల్డ్‌లో పెట్టినట్లు చెప్పారు. ఇక అంతకుముందే గగన్‌యాన్ ప్రయోగంలో స్వల్పమార్పులు చోటుచేసుకున్నాయి. కౌంట్‌డౌన్ ప్రక్రియ శుక్రవారం రాత్రి 7.30 గంటలకు ప్రారంభమైంది. ఉదయం 8.00 గంటలకు ఈ పరీక్ష జరగాల్సి ఉండగా.. మొదట గగన్‌యాన్ ప్రయోగాన్ని అరగంట ఆలస్యంగా ప్రయోగిస్తున్నట్లు చెప్పింది. దాంతో.. శనివారం ఉదయం 8.30 గంటలకు నిర్వహించాల్సి ఉండగా.. చివరి క్షణంలో సాంకేతిక లోపంతో ఆగిపోయింది. రోదసిలోకి సొంతంగా వ్యోమగాములను పంపేందుకు గగన్ యా న్ ప్రాజెక్టు చేపట్టింది ఇస్రో. 'టెస్ట్ వెహికిల్ అబార్ట్ మిషన్' (టీవీ–డీ1) అనే పరీక్ష ద్వారా వ్యోమగాముల భద్రతకు సంబంధించిన వ్యవస్థ సమర్థతను విశ్లేషించాల్సి ఉంది. గగన్ యాన్‌కు ముందు ఇస్రో నిర్వహించనున్న నాలుగు పరీక్షల్లో టెస్ట్ వెహికల్ అబార్ట్ మిషన్ మొదటిది. ఇంతకుముందు 2018లో ఇలాంటి పరీక్ష నిర్వహించినప్పటికీ.. అది పరిమిత స్థాయిలోనే జరిగింది. ఈసారి దాదాపుగా పూర్తిస్థాయిలో సిద్ధమైన వ్యోమనౌకను పరీక్షించనున్నారు. దీని ఫలితాల ఆధారంగా ఇస్రో తదుపరి పరీక్షలకు సిద్ధమవుతుంది. సాంకేతిక సమస్య ఏంటనే దానిపై శాస్త్రవేత్తలు పరిశీలన రువాత త్వరలోనే కొత్త ప్రయోగ తేదీని ప్రకటిస్తామని ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రకటించారు ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని చివరి క్షణంలో హెూల్డ్‌లో పెట్టారు ప్రయోగంలో సాంకేతిక సమస్య ఏర్పడిందని.. సమస్య ఎక్కడ వచ్చిందో గుర్తిస్తామన్నారు. అన్ని సరిచూసుకొని మరోసారి గగన్‌యాన్ పరీక్ష చేపడతామన్నారు ఇస్రో చైర్మన్.

***తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప్టిన గృహలక్ష్మి అర్ధంతరంగా ఆగిపోయినట్టు వినిపిస్తోంది. ఇందుకు కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసారని వార్తలొస్తున్నాయి. నిజమేనా?***

**– కిమిడి రాఘవరావు, వరంగల్**

నిజమే రాఘవగారూ... తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకంపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఈ పథకం అమలు చేయడంపై కోర్టు శుక్రవారం స్టే విధించింది. అక్కడ గిరిజనేతరులకు ఇండ్లు కట్టుకునేందుకు సాయం చేస్తున్నారని ఆదివాసీ సేన ప్రధాన కార్యదర్శి సాయిబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 5వ షెడ్యూల్డ్ నిబంధనలు అమలు అయ్యేలా చూడాలని కోర్టును ఆశ్రయించారు. సాయిబాబు పిటిషన్ పై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గృహలక్ష్మి పథకం అమలుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నవంబర్ 6కి తదుపరి విచారణ వాయిదా వేసింది కోర్టు. ఎన్నికలు పూర్తయ్యేవరకు ఈ పథకం అమలు అసాధ్యమేనని పిస్తోంది.

**తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్లే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇది నిజంగా హర్షణ్యయపరిణమమే. మీరే మంటారు**

**పట్నాన రాజశేఖర్, నిజామాబాద్**

అభ్యర్థుల ఎంపిక, ప్రచారంలో మిగిలిన పార్టీలు దూకుడుగా వ్యవహరిస్తోంది. బీజేపీ మాత్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రతి అంశంపై ఢిల్లీ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటోంది. ప్రస్తుతం అభ్యర్థుల ఎంపికపై ఢిల్లీలో బీజేపీ కసరత్తు చేస్తోంది. మోదీ, అమిత్‌షా, నడ్డా ఆధ్వర్యంలో అర్ధరాత్రి వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుంది. బీసీలు, మహిళలకు మిగిలిన పార్టీల కంటే ఎక్కువ సీట్లు ఇచ్చే యోచనలో ఉంది కమలం పార్టీ. ఈ తెలం గాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. ప్రధానంగా బీసీలను ఆకట్టుకునేలా ప్రణాళికలు రూపొందిస్తోంది బీజేపీ. జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు అత్యధిక సీట్లు కేటా యిస్తే.. కలిసివస్తుందని అంచనా వేస్తోంది. 119 స్థానాల్లో 12 ఎస్టీ, 19 ఎస్సీ రిజర్వుడ్ స్థానాలు మినహాయిస్తే . 88 జనరల్ స్థానాలు ఉంటాయి. ఇందులో 40 సీట్లను బీసీలకు కేటాయిస్తే.. బడుగు బహీనవర్గాల ఓటు బ్యాంకు . పార్టీకి కలిసి వస్తుందని అంచనావేస్తోంది కాషాయ దళం. బీసీ కార్డ్‌తో ఎన్నికలకు వెళ్లాలని.. ఇందులో భాగంగా బీసీ నేతను సీఎం అభ్యర్థిగా ప్రకటించాలని భావిస్తోంది టీబీజేపీ. ఎన్నికల్లో బీసీ నినాదం తమకు తిరుగులేని అస్త్రంగా మారుతుందని లెక్కలేసుకుంటోంది. తొలి జాబితాలో 40–50 మంది పేర్లను ప్రకటించే ఛాన్స్ ఉంది. వీరిలో సీనియర్లు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది.

## లెజెండ్

### విశాఖ ఉక్కు కర్మాగారం సాధించిన
# పోరాట యోధుడు అమృత రావు



తమనంపల్లి అమృతరావు. ఈ పేరు చాలా మందికి తెలియదు. 55 ఏళ్ళక్రితం విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ఒక పోరాట యోధుని మొండి పట్టు, మొక్కవోని దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సఫలం కాగా, నేడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, పోరాడి తెచ్చుకున్న ఫ్యాక్టరీ ప్రైవేటు పరం కాబోతోంది. ఈ నేపద్యంలో నాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం దీక్షా దక్షులై విజయం సాధించి గొప్ప పోరాట యోధుని గుర్తుకు చేసుకోవాల్సిన తరుణం, సందర్భం. విశాఖ ఉక్కు– ఆంధ్రుల హక్కు నినాదం ఒక వజ్రాయుధం. విశాఖ ఉక్కు కర్మాగారం సాధన ఉద్యమానికి 56 ఏళ్లు కావస్తున్నా, సాధించిన కర్మాగారం ప్రైవేటు పరం కాకుండా తిరిగి ఉద్యమ కార్యాచరణ 550 రోజులు దాటినా అదే నినాదం ఇంకా మాత్రం ఖంగుమంటూనే ఉంది. ఆ నినాదానికి అమృతం పోసి శాశ్వతం చేసిన మహనీయుడు టి. అమ్మృతరావు. అలా ఉక్కు పరిశ్రమను ఏర్పాటులో, తద్వారా ఆధునిక విశాఖ నిర్మాణంలో ఆయన పాత్ర అపూర్వం, అనిర్వచనీయం. అమోఘం. ఆయన పుట్టింది... విశాఖలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసేందు కేనని నేటికీ తలుచుకుంటుంటే ఆయన లక్ష్య సాధన వెనక అమృత రావు కృషి స్పష్టం అవుతుంది. 1920 అక్టోబరు 2 1 తేదీన గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం విశదల గ్రామంలో ఆరుళప్ప అన్నమ్మ దంపతులకు అమృత రావు జన్మించారు. చిన్నతనం నుండి రాజకీయాల మీద ఆసక్తి ఎక్కువ ఉండేది. కర్నూలు జిల్లా డోన్లో విద్యాభ్యాసం చేసిన అమృతరావు చిన్న వయస్సు లోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీలో కొంతకాలం పనిచేశారు. నైజాం ప్రాంతంలో జరిగిన రజాకార్ల ఉద్యమంలో పాల్గొన్న అమృత రావు నిజాం రైల్వే శానిటరీ ఉద్యోగ సంస్థ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. భాషా ప్రాతి పదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రకాశం పంతులు నివాస గృహం ఎదుట నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేస్తున్న దీక్ష నేపథ్యంలో పలువురు రాష్ట్ర నాయకుల సూచన మేరకు నిరాహార దీక్షను విరమించారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేంద్రం అప్పట్లో ప్రకటన చేసినా కూడా అది ఆచరణకు నోచుకోలేదు. దాంతో, రాష్ట్ర, కేంద్ర పాల కుల ఉదాశీనత ఓ వైపు, మరో వైపు ఉక్కు పరి శ్రమ వేరే రాష్ట్రాలకు తరలి పోతుందన్న ఆందోళన నేపథ్యంలో చెప్పిన మాటకు కట్టుబడి విశాఖలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాల్సిందే నని ఎలుగెత్తి అరచి ఒకే ఒక గొంతు అమృతరావుదే. అంతవరకూ విశాఖకు ఉక్కు పరిశ్రమ కావాలని కోరిన వారే తప్ప దాని, ఆచరణాత్మక కార్యక్రమాలు చేపట్టింది లేదు. పతాకస్థాయికి చేర్చి భారీ ఉద్యమాన్ని నిర్మించిన ఘనత మాత్రం అమృతరావుదే నని చెప్పాలి. ఆ 1966 సంవత్సరం అక్టోబర్ నెల 14వ తేదీ ఆరో ఓ మహెరీద్యమానికి శ్రీకారం చుట్టిన రోజు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 56 రోజులు అకుంఠిత దీక్ష చేపట్టి, అమరణ దీక్షలోనే అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు బాటను నడచి, చరిత్ర గర్వించిన మరో గొప్ప ఉద్యమానికి ఆవిష్కరణ జరిగిన రోజు. అదే "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదంతో అమృతరావు చేపట్టిన పోరు. అమృతరావు విశాఖ కలెక్టరేట్ వద్ద ఆమరణ దీక్ష చేపట్టగా.. "విశాఖ ఉక్కు– ఆంధ్రుల హక్కు"నినాదంతో ఆంధ్ర దేశాన్ని కుదిపేసింది. ఆ ఉద్యమంలో 32 మంది ప్రాణాలను కోల్పోయారు. విద్యార్థులు బందులు నిర్వహిం చారు. ఈ దీక్ష రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థు లను కదిలించింది. వామ పక్షాలను ఉద్యమం వైపు అడుగులు వేయించింది. అన్ని రాజకీయ పక్షాలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తెన్నేటి విశ్వనాథం, యం.వి.భద్రం, రావిశాస్త్రి, చౌదరి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. అమృతరావు దీక్షకు మద్దతుగా జనసంఘ్ పార్టీ నాయకులు, ప్రజాపార్టీ నాయకులు దీక్ష చేశారు. రోజులు గుడు స్తున్నా. ఆరోగ్యం క్షీణిస్తున్నా కూడా అమృతరావు వెనక్కు తగ్గలేదు. మొక్కవోని దీక్షతో ఉక్కు కల్పమే చూపించారు. అమృతరావు దీక్ష విరమింప జేయాలని నాటి పీసీసీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వావిలాల గోపాల కృష్ణయ్య, అప్పుడు దొర, భాట్టం శ్రీరామ్మూర్తి కొందరు కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని కోరారు.

కాసు బ్రహ్మానందరెడ్డి ఆఘమేఘాల మీద ఢిల్లీకి వెళ్లి అక్కడి పెద్దలను కలసి విశాఖ ఉక్కు ఉద్యమాన్ని గురించి వివరించారు. అప్పటికే కొత్తగా ప్రధానమంత్రి అయిన శ్రీమతి ఇందిరా గాంధీ దృష్టిలో విశాఖ ఉక్కు ఉద్యమం పడింది. అమృతరావు మొండితనాన్ని గురించి ఆమె తెలుసు కున్నారు. విశాఖలోనే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చారు. కాసు బ్రహ్మానందరెడ్డి విశాఖకు నేరుగా వచ్చి, కలెక్టరేట్ వద్ద దీక్షలో ఉన్న అమ్మృతరావుకు కేంద్రం ప్రకటనను వినిపించి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆ విధంగా విశాఖలో 1971లో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఆయన సతీమణి చిరంజీవి కూడా గుంటూరులో విశాఖ ఉక్కు కోసం పది రోజులు ఆమరణ దీక్ష చేయడం గమనార్హం.

అమృతరావు తమ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయ దలచి గాంధీజీ మిషన్ అనే సంస్థను స్థాపించారు. 1956లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి మధ్య నిషేధ కార్యకర్తల మండలికి సభ్యులయ్యారు. గుంటూరు పట్టణం లో పొట్టి శ్రీరాములు నగర్ ఏర్పాటుకు కృషి చేసి వందలాది నిరు పేదలకు వసతి సౌకర్యం కలిగించారు 1971లో జై.ఆంధ్ర ఉద్యమంలో ఆది ఆంధ్ర సేవను స్థాపించారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులతోవారి అభ్యున్నతికి కృషి చేశారు. అమృతరావు హైదరాబాద్ జంట నగరాలలో సెట్విన్ బస్సుల ఏర్పాటుకు కృషి చేశారు. జాతీయ ప్రొహిబిషన్ కౌన్సిల్ సభ్యుడిగా వ్యవహరిం చారు. మన పుణ్య భూమి వారపత్రికకు సంపాద కులుగా వ్యవహరించిన అమృతరావు 1989 ఏప్రిల్ 27న కన్ను మూశారు.

## నవ కవిత్వం

### ఓ వయ్యారి తార



ఆకాశం అవని కలిసి
ముచ్చటించుకునే చోట
ప్రకృ్ాఎతి అందాల పాన్పు
వేసింది!

సంధ్యాకాంతి చీకట్లను తరిమి
మట్టి పరిమళాల గోధూళిలో
వెలుగు దీపం పెట్టింది!

డస్సి నిజ వాసాలకేతెంచిన జన
హృాఎదయాల్లో ఊహల
తరంగాలు
వేనువులై పల్లవిస్తున్నవి!

మబ్బుల మాటున
రేరాజు ఉత్సాహంగా తారలవైపు
వడి వడిగా పరుగు తీస్తున్నడు!
ఆ వెండి వెలుగుల్లో
అల్లంత దూరాన ఓ కొండ
శిఖరం
ఆకాశాన్ని ముద్దాడుతన్నది!

ఓ వయ్యారి తార
వెలుగు నిచ్చెన వేసుకుని
ఇల వంక దిగుతున్నది!

ఆకాశం అవని కలిసిన చోటు
వెదికి వెదికి అలసిన ఆ తార
ఉదయ వెల్గులో కలిసిపోయింది!

**పి.బక్కారెడ్డి**
**9705315250**

## రన్నింగ్ వాయిస్




**ముఖచిత్ర కథనం బాగుంది**

ఆదివారం అనుబంధంలో ముఖచిత్ర కథనంగా దసరా సందర్భంగా వచ్చిన ప్రత్యేక కథనం విపులంగా ఉంది. రచయితకు ధన్యవాదాలు. సందర్భానుసారంగా సాంప్రదాయాలను పరిరక్షించేలా సూర్య కృషి చేస్తుండటం ఆనందదాయకం.

**– పి చంద్ర జీవన్, శ్రీకాకుళం**

**కవితలు మరికొన్ని ప్లీజ్**

ఆదివారం అనుబంధంలో ఔత్సాహిక రచయితలను ప్రోత్సహించేలా ప్రచురిస్తున్న కవితాక్షరాలు మనసును ఉప్పొంగేలా చేస్తున్నాయి. జనసామాన్యుల గుండెచప్పుడగా మరిన్ని ప్రచురితమయ్యేలా చూడండి.

**– మాడుగుల సులోచనా దేవి, కొత్తగూడెం**

**సీరియల్ ప్రచురించండి**

గతంలో ఆదివారం అనుబంధంలో పలు సీరియల్‌్స్‌ని ప్రచురించే వారు ఇప్పుడు అది లేదు. కొత్త తరహా రచయితలను ప్రోత్సహించే సూర్యలో మరో సీరియల్‌ని ఆశిస్తున్నాం.

**– పండూరు బ్రహ్మానందం, విశాఖపట్నం**

**వంటలు ఘుమఘుమలాడాయ్**

ఈవారం అనుబంధంలో ఇచ్చిన వంటలు నిజంగా కొత్త రుచులను చూపే అదృ్ాఎష్టం కలిగించాయి. అవి చూసింది లగాయతూ పనిలో పనిగా చేసి ఇంట్లోవారిని మెప్పించా. మరిన్ని సరికొత్త వంటకాలు గురించి ప్రచురించండి.

– కాసా మహాలక్ష్మి, బెంగళూరు

**బుడతడు బాగున్నాడు**

ఈవారం బుడత పేజిలో ప్రచురిస్తున్న కథ చిన్న పిల్లలనే కాదు పెద్దలనీ ఆకట్టుకునేలా ఉంది. ఇలాంటి కథలు, వేమన పద్యాలు చిన్నారులకు తెలిసేలా ప్రచురించడం అవశ్యం కూడా. మీకు ధన్యవాదాలు

**– కొత్తపల్లి సుబ్బారాయుడు, ఇసిఐల్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం అటు తెరపై, ఇటు ఓటిటిలో విడుదలవుతున్న సినిమాలపై నిష్పక్షిక విశ్లేషణలు బాగున్నాయి. విశ్లేషకులకు ధన్యవాదాలు


**– కొండదాడి మునిమాణిక్యం, విజయవాడ**

## నిలువెత్తు ఆక్రోశం



ప్రపంచం తల ఊపటంకోసం
ఆత్మాభిమానాన్నెందుకు
తగలెట్టుకోవాలి?
ధనదాహపు రక్త సంబంధాలు
నరనరాల్లో కర్కశంగా
రాటుదేరిన గుండెలతో ప్రవహిస్తుంటే
ఎందుకు నిశ్శబ్ధంగా రోదించాలి?
కట్టుబాట్లు తెగిపోయాక
కేవలం ముందరికాళ్ళనెందుకు
బలవంతపు చేతగానితనానికి
అప్పగించాలి?
ఎవరు మెచ్చాలని
మనం మనలా వుండకుండా
మనసుచంపుకుని బ్రతకాలి?
ఎవరు ఆదరించారని
నచ్చకపోయినా ఎదుటివాళ్ళకు
హారతివ్వాలి?
నోరుమూసుకుంటే
నెత్తినెక్కి తొక్కుతుంది..
నోరుచేసుకుంటే
గయ్యాళితనాన్ని నెత్తినేసి రుద్దుతుంది
ఇదీ సమాజం!
ఇక్కడ విలువలకు
నిజాలకూ తావుండదు
అయినా.. బ్రతుకుబండి
నడవటంకోసం
ఊపిరున్నంతవరకూ కలిసి
సాగించాల్సిందే
అశాశ్వతమైన జీవితాంతో
శాశ్వత ప్రయాణం!!


**---డేగల అనితాసూరి.**
**9247500819**



# చిన్నారులకి, మహిళలకి ఆత్మీయ హస్తాన్ని అందిద్దాం

"మానవ జాతి మనుగడకే ప్రాణం పోసింది మగువ. త్యాగంలో, అనురాగంలో తరగని పెన్నిధి మగువ..." అంటూ స్త్రీ జాతి ఔన్నత్యాన్ని ఎంతో గొప్పగా కవిత్వీకరించి చెప్పారు ఓ సినీ మహాకవి గారు. నిజమే కదండి త్యాగంలో, అనురాగంలో స్త్రీ నిజంగానే ఓ గొప్ప ప్రతిభమూర్తి . అమ్మగా, వదినగా, అక్కగా, చెల్లిగా, అంతకుమించి ఓ గొప్ప స్నేహితురాలిగా ఎంతో గొప్పగా తన పాత్రను పోషిస్తూ సముద్రం అనే కుటుంబ ఆటుపోట్లను నుండి రక్షించి ఆ కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ అహర్నిశలు శ్రమిస్తుంది. ఇంటాబయటా ఒత్తిడులు అధిగమిస్తూ కొవ్వొత్తిలా తాను కాలిపోతున్నా అందరికీ వెలుగుల్ని పంచుతుంది మహిళ. భారతీయ ఇతిహాసాల్లో కూడా స్త్రీకి ఉన్నతమైన స్థానం వుంది. ఆ స్థానాన్ని పదిలపరుచుకుంట నా కేవలం వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో మేమున్నా మంటూ ముందుకు వస్తున్నారు మహిళలు. ఇలా అన్నీ తానై అన్నింటా తానై అనేక బాధ్యతలు వారు సమతూకం చేసుకుంటూ ఇంటా బయట అనుబంధం ఛిద్రం కాకుండా జాగ్రత్తగా కాపాడుకుంటున్నారు. ఇది ఒక కోణమైతే, మరొక కోణంలో కొంత మంది మహిళలు, బాలబాలికలు స్వేచ్ఛను, బతికే హక్కును కూడా కోల్పోయి సామాజిక చీకటి కోణంలో మగ్గుతూ మృగాళ్ల చేతిలో నలిగిపోతు బ్రతికుండగానే ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్న బాలబాలికలు, మహిళల దగ్గర నుంచి, ఇంకా పది నెలలు కూడా నిండని పసిబిడ్డలు ఎంతో మంది ఉన్నారు. వారిలో మరీ పసిపిల్లల్నయితే ఛిద్రం చేసి, హత్య చేసి మాయం చేస్తున్నారు.

ఈ అక్రమ రవాణా ఒకటి రెండు దేశాలకు పరిమితమైన సమస్య కాదు. ప్రపంచంలోని 170 దేశాలలో మానవ అక్రమ రవాణా జరుగుతుంది. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ప్రకారం ప్రస్తుతం ఈ వ్యాపారం పది లక్షల కోట్లకు పైమాటే. ప్రస్తుతం అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రెండు కోట్ల పది లక్షల మంది వరకు అక్రమ రవాణాకు గురై ఆ బానిసత్వం నుంచి బయటకు రాలేక పోతున్నారు. వీరిలో ఎక్కువ మంది శ్రమ దోపిడీలో భాగమై పోతున్నా రు. సూడాన్ వంటి ఆఫ్రికా దేశాలలో ఇలాంటి కట్టు బానిసత్వం మరీ ఎక్కువ. అలాగే లక్షలమంది గృహ నిర్బంధంలో ఉండి సమిదల్లా మగ్గిపోతున్నారని ఇండియన్ లేబర్ యాక్ట్ తేల్చిచెప్పింది. అంతర్జాతీయంగా గుర్తించిన ఆయుధాల స్మగ్లింగ్, డ్రగ్ మాఫియా, ఆ తర్వాత ఆడపిల్లల అక్రమ రవాణానే అధికంగా వుంది. మొదటి రెండు ఆర్థిక నేరాలు అయితే మూడవది మాటువేసి, కిడ్నాప్ చేసి పిల్లల్ని, అమ్మాయిల్ని అమ్మేసి సొమ్ము చేసుకోవడం అత్యంత సులువుగా డబ్బు సంపాదించే రాచ మార్గంగా మారిపోయింది. ఇలా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన వందల కోట్ల డాలర్ల వ్యాపారానికి ముఖ్యంగా పేదరికం ఆడపిల్లల్ని బలిపశువుల్ని చేస్తుంది. అక్రమ రవాణా ద్వారా వ్యభిచారంలో చిక్కుకున్న వారిని బయటికి తేవడం ఎంత ముఖ్యమో వారి పిల్లలు అదే కూపంలోకి చిక్కుకోకుండా కాపాడటం కూడా అంతే ముఖ్యం. ఇలాంటి చేదు అనుభవాల నుంచి బయటకు వచ్చిన వాళ్ళకు సమాజంలో కనీసం సాటి మనుషులుగా కూడా గౌరవం దక్కడం లేదు. ఈ పరిస్థితి నుంచి సమాజం ఇంకా మారాల్సి ఉంది. అమ్మాయిలు మాయమవుతున్న సంఘటనలపై సామాజిక బాధ్యత పెరగాల్సి ఉంది. . అలాగే ఎన్నో సవాళ్ళ మధ్య కూడా కొన్ని స్వచ్ఛంద సంస్థలు మార్పు కోసం ప్రయత్నిస్తున్నారు. బాధితులకు కొత్త జీవితాన్ని అందించే దిశగా అడుగులు వేస్తున్నారు. వీరు ఎంతో చురుగ్గా, చైతన్యవంతంగా




పనిచేస్తూ అక్రమ రవాణా నుంచి బయటపడిన పిల్లలకి చదువు చెప్పించమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని వారిని చదివిస్తున్నారు. ఇంకా చేదు అనుభవాల నుంచి బయటపడేలా ఆత్మ విశ్వాసాన్ని పెంచడంతోపాటు, రోగాల బారిన పడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ చక్కని వైద్యాన్ని కూడా అందిస్తున్నారు. అలాగే వ్యభిచారం, అక్రమ రవాణా, బాలికలపై లైంగిక దాడులను నిరోధించడానికి చట్టంలో గట్టి నిబంధనలే ఉన్నాయి. మైనరు ఆడపిల్లలతో వ్యభిచారానికి పాల్పడినవారికి ఏడేళ్ల నుంచి పదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. వ్యభిచారాన్ని వ్యాపారంగా నిర్వహించే వారికి రెండేళ్ల జైలు శిక్ష పడుతుంది. మనుషుల్ని అక్రమంగా తరలించే వాళ్లకు మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందని చట్టంలోని నిబంధనలు చెబుతున్నాయి. . ఐపీసీ లో మైనర్ బాలికలను అక్రమంగా తరలించడం, దాడులకు పాల్పడటం లాంటి నేరాలకు పదేళ్ల దాకా శిక్ష విధించే సెక్షన్లు కూడా ఉన్నాయి. కాబట్టి ఆ కేసుల్ని ఏళ్ల తరబడి సాగదీయకుండ శిక్షలను మరింత కఠినతరం చేయాలి. ఇలాంటి కేసులో విచారణ త్వరితగతిన జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. చట్టాన్ని కఠినంగా అమలు చేయగలిగితే సమస్య చాలావరకు తీరినట్లే.

అలాగే ఐక్యరాజ్య సమితి కూడా ప్రపంచ వ్యాప్తంగా ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవడానికి సహృదయంతో ముందుకు వచ్చింది. ఆరేళ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ మానవ అక్రమ రవాణా అరికట్టడానికి సమాజంలో, ప్రజల్లో, మరీ ముఖ్యంగా మహిళల్లో చైతన్యం తెచ్చేందుకు ఐక్య రాజ్య సమితి విస్తృతంగా ప్రయత్నం చేస్తోంది. ప్రపంచం మొత్తానికి "మలాలా" అంటే తెలియని వారు ఉండరేమో. ఆమె ఐక్యరాజ్యసమితిలో బాలికల సమస్యల గురించి అద్భుతంగా ప్రసంగించి "నోబుల్ శాంతి బహుమతి"ని గెలుచుకున్న "యూసఫ్ జే మలాలా". ఈమెను ఆకర్శించిన మరో భారతీయ అమ్మాయి "అనోయరా". ఇరువురూ కూడా బాలికలు, మహిళల హక్కుల కోసం, ఇంకా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విస్తృతంగా పోరాటం చేస్తున్నారు. 18 ఏళ్ళ వయసులోనే బాలికల అక్రమ రవాణాపై పోరాటం మొదలు పెట్టింది ఈ బెంగాలీ ముద్దుబిడ్డ అనోయరా. ఇండియన్ మలాలాగా పేరు తెచ్చుకున్న అనోయరా పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ లలో బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, స్కూల్ డ్రాపవుట్ నిరోధంపై, బాల కార్మిక వ్యవస్థలపై పనిచేస్తుంది. స్వచ్ఛంద సంస్థల సహకారంతో 180 మంది పిల్లలను ట్రాఫికింగ్ నుంచి కాపాడిన ఈమె 35మంది చిన్నారులకు బాల్య వివాహాలు జరగకుండా నిరోధించింది. ఇంత చిన్న వయసులోనే అంత గొప్పగా పరిణతి చెందిన మాలాలా, అనోయరాలను చూసైనా మనం కూడా మారుదాం. మన ఆలోచనలను మార్చుకుందాం.

"అపురూపమైనదమ్మ ఆడజన్మ ఆ జన్మకు పరిపూర్ణత ఇల్లాలమ్మ. మగవాని బతుకులో సగపాలు తనదిగా జీవితం అంకితం చేయగా..."అంటూ అద్భుతంగా అక్షరీకరించారు స్త్రీ ఔన్నత్యాన్ని మరో సినీ కవిగారు. అందుకే మనమంతా ఈ నరకం నుండి బయట పడిన వాళ్లని సాటి మనిషిగా గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకొందాం. మన అక్కగా, చెల్లిగా, కూతురిగా వారిని ఆదరిద్దాం, అభిమానిద్దాం. అలాగే ఎవరైనా ప్రమాదంలో చిక్కుకున్నారని తెలిస్తే "1098" చైల్డ్ లైన్ నెంబర్ కి ఫోన్ చేద్దాం. ఎందుకంటే ఈ "చైల్డ్ లైన్" భారత ప్రభుత్వం వారు మొదలు పెట్టిన ఒక ఉచిత ప్రభుత్వ నెంబర్. భారత దేశంలోని ప్రతి జిల్లాకేంద్రంలో ఇది లభిస్తుంది. ఏమి చెయ్యాలో తెలియక పోయినా సరే 1098 నెంబర్ కి ఫోన్ చేయండి. ఆపదలో ఉన్న చిన్నారులకు మహిళలకు చీకటిలో చిరుదీపంలా ఆత్మీయ హస్తాన్ని అందిద్దాం. మన తోబుట్టువులను ఆదరించి వారి జీవితాల్లో వెలుగులు నింపుదాం.



పింగళి భాగ్యలక్ష్మి
9704725609

# హనీ చిల్లీ పొటాటో రిసిపి

మీ ఇంటి పిల్లలు సాయంత్రం వేర్వేరు స్నాక్స్ అడగడం ద్వారా కోపం తెచ్చుకుంటారా? అయితే వారికి ఫ్రెంచ్ ఫ్రైస్ లాగా కనిపించే హనీ చిల్లి బంగాళాదుంపగా చేసి ఇవ్వండి. ఇది అద్భుతమైన రుచిని కలిగి ఉంటుంది మరియు ఇంట్లో ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. మరియు దీన్ని చేయడం చాలా సులభం. ఇది మాత్రమే కాదు, అగ్ని సహాయంతో మీరు వెల్డింగ్ చేయవచ్చు. ఇప్పుడు ఆ హనీ మిరప బంగాళాదుంప రెసిపీని ఎలా తయారు చేయాలో చూద్దాం. దీన్ని చదవండి, రుచి చూడండి

**అవసరమైనవి:** బంగాళాదుంపలు - 500 గ్రా, ఎర్ర మిరప - 1 , (మెత్తగా తరిగినవి), వెల్లుల్లి - 5 లవంగాలు (మెత్తగా తరిగినవి), మొక్కజొన్న పిండి - 2 టేబుల్ స్పూన్లు, ఆయిల్ - 1 టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి, నువ్వులు - 2 టేబుల్ స్పూన్లు

**వేయించడానికి ...** , మిరప రేకులు - 2 టేబుల్ స్పూన్లు, టొమాటో చిల్లి సాస్ - 1 టేబుల్ స్పూన్, లి వెనిగర్ - 1 టేబుల్ స్పూన్, తేనె - 2 టేబుల్ స్పూన్లు

రెసిపీ తయారుచేయు విధానం: : మొదట బంగాళాదుంపలను నీటిలో వేసి బాగా కడగాలి. తరువాత కుక్కర్లో ఉంచండి,



బంగాళాదుంపలను ముంచడానికి తగినంత నీరు పోసి ఓవెన్లో ఉంచండి, అందులో కొద్దిగా ఉప్పు వేసి, కుక్కర్ను కవర్ చేసి, ఒక విజిల్ వచ్చే వరకు ఉడికించండి.

తర్వాత విజిల్ పోయినప్పుడు, కుక్కర్ తెరిచి, బంగాళాదుంపలను తీసుకొని వాటిని తొక్కండి మరియు ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి పొడవాటి ముక్కలుగా కత్తిరించండి.

తరువాత ఒక పెద్ద గిన్నె తీసుకొని, మెత్తగా తరిగిన వెల్లుల్లి, ఎర్ర కారం, ఉప్పు మరియు మొక్కజొన్న పిండి వేసి, అందులో కొద్దిగా నీరు పోసి, ఎక్కువ నీరు లేకుండా కొద్దిగా చిక్కగా కలుపుకోవాలి మరియు 3-5 నిమిషాలు ఒంటరిగా ఉంచండి.

తర్వాత అందులో బంగాళాదుంపలు వేసి ఫ్రై చేయండి.

తరువాత, వేయించడానికి స్టౌ మీద పాన్ ఉంచండి, అవసరమైన నూనెను దానిలో పోయాలి మరియు అది వేడిగా ఉన్నప్పుడు, ఫ్రై చేసి పెట్టుకున్న బంగాళాదుంపలను ఉంచండి మరియు బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. క్రంచ్ బహుశా సరిపోకపోతే, మీరు దాన్ని మరోసారి నూనెలో వేయించవచ్చు.

తరువాత స్టౌ మీద మరో ఫ్రైయింగ్ పాన్ పెట్టి, అందులో కొద్దిగా నూనె పోసి వేడిగా ఉన్నప్పుడు, తరిగిన 2 వెల్లుల్లి రెబ్బలు, నువ్వులు, వెనిగర్ మరియు టొమాటో మిరప సాస్ మరియు వేయించిన బంగాళాదుంపలను వేసి ఒక నిమిషం బాగా వేయించి, తరువాత పోయాలి దానిలోకి తేనె వేసి బాగా కలపాలి, పైన కొద్దిగా నువ్వులు వేసి చల్లుకోండి, రుచికరమైన తేనె మిరప బంగాళాదుంప సిద్ధం చేయండి!



# విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం

# పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం

**దసరా వచ్చిందంటే విజయనగరం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంటుంది. ఉత్తరాంధ్ర ఇలవేల్పుగా పూజలందుకుంటున్న పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాలు దసరా నుండి మొదలవుతాయి. పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం ప్రతీ ఏటా ఘనంగా నిర్వహిస్తారు. ఇంతకి సిరిమానోత్సవం అంటే ఏంటి? బొబ్బిలి యుద్ధానికి సిరిమానోత్సవానికి ఉన్న సంబంధమేంటి? సిరిమానోత్సవం ఎలా మొదలైంది?**

భక్తుల ఆపదమొక్కులు, డప్పుల వాయిద్యాలు... వేపాకు తోరణాలు.. పోతులరాజుల పదనర్తనలు నడుమ విజయనగరంలో సిరిమానోత్సవ సందడి నెలకొంది. ప్రతియేటా నిర్వహించే ప్రాంతీయ పండుగ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సమైక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, విజయనగరం వాసుల ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి జాతర ఏర్పాట్లతో ప్రత్యేక వాతావరణం చోటుచేసుకుంది. రెండు రోజులపాటు జరిగే సిరిమానోత్సవ సంబరాలు మొదలుకానున్నాయి.

265 ఏళ్ల క్రితం విజయనగరం సంస్థానానికి నాటి రాజు పెద విజయరామరాజు చెల్లెల్నే పైడిమాంబగా చెబుతారు. తాను దేవతగా అవతరించానని, తన ప్రతిమ పెద్ద చెరువులో వెలసి ఉందని, ఆ విగ్రహాన్ని బయటకు తీసి ప్రతిష్టించి పూజలు చేయాలని చెప్పి అదృశ్యమయినట్టు, ఆ విగ్రహాన్ని బయటకు తీసి ఆ పెద్ద చెరువు ఒడ్డునే వనం గుడిగా ఆలయం నిర్మించి ప్రతిష్టించి పూజలు చేసినట్లు చరిత్ర చెపుతోంది. ప్రస్తుతం ఉన్న మూడు లాంతర్ల సెంటర్ దగ్గర మరో ఆలయం కట్టారు. దీనినే చదురుగుడి అంటారు. ఇలా పైడిమాంబ నిత్య పూజలు అందుకునే పైడితల్లిగా అవతరించారు. రెండు ఆలయాలైన వనంగుడి, చదురు గుడిలో ధ్వజ స్థంభాలుండవు. పైడితల్లి అమ్మవారు ధ్వజ స్థంభాన్నే సిరిమాను రూపంలో ప్రజల దగ్గరికి తీసుకుని వెళ్తారు. పైడి తల్లి పూజరిని అవహించి ప్రజలకు, రాజ కుటుంబీకులకు ఆశీర్వాదం అందిస్తారు. పైడితల్లి ఉత్తరాంధ్రుల కల్పవల్లిగా పూసపాటి రాజుల ఇలవేల్పుగా భాసిల్లుతోంది. పైడితల్లి అమ్మవారి దేవాలయం విజయనగరం మూడు లాంతర్లు కూడలి వద్ద 1757లో నిర్మించారు. 1758లో ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు నేటివరకూ సుమారు శతాబ్దాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి.

(మిగతా 6వ పేజీలో)

## విజయనగరం సిరిమానోత్సవం అతిపెద్ద వేడుక

సిరిమానోత్సవం రాష్ట్ర పండుగ. విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం... పైడితల్లి ఉత్సవాలకు తలమానికం. రెండున్నర శతాబ్దాలకు పైబడి నిరంతరాయంగా సిరిమానోత్సవం జరుగుతోంది. ఏటికేడాది పైడితల్లిని దర్శించువచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఉత్తరాంధ్రుల కల్పవల్లి, విజయనగరం ప్రజల ఇలవేలుపు శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు తలమానికం సిరిమానోత్సవం. పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను అక్టోబర్ 15నుండి నవంబర్ 15 వరకు నెల రోజుల పాటు ప్రధానంగా అక్టోబర్ 31న సిరిమానోత్సవం జరుపుకుంటారు.



## యుద్ధానికి దారితీసిన నీటి వివాదం..

1757 వరకు బొబ్బిలి, విజయనగరం రాజుల మధ్య స్నేహం కొనసాగింది. ఆ సమయంలో బొబ్బిలి రాజుగా రాజా గోపాలకృష్ణ రంగారావు, విజయనగరం రాజుగా పూసపాటి పెద విజయరామ రాజు ఉండేవారు. ఈ రెండు రాజ్యాల సరిహద్దు వాగుల్లోని నీటి వాడకం విషయంలో వివాదం తలెత్తింది. అది యుద్ధానికి దారి తీసింది. అదే బొబ్బిలి యుద్ధం. అమ్మవారుగా కొలవబడుతున్న పైడితల్లి విజయనగరం పూసపాటి రాజవంశీయులు పెద విజయ రామరాజు చెల్లెలు. పసిప్రాయం నుండి అధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది. అన్న పొరుగు రాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమెను కలతపెట్టింది. బుస్సీ కుట్రకు లొంగిపోయిన విజయరామరాజు చెల్లెలి యుద్ధ నివారణ ప్రయత్నాల్ని లెక్కచేయలేదు.ఆ యుద్ధంలో వెలమ వీరులు తమ పౌరుష ప్రతాపాల్ని పణంగా పెట్టి విజయమో వీర స్వర్గమో అన్నట్లు పోరాడారు. విజయం విజయరామరాజునే వరించింది. పెద విజయరామరాజు చెల్లెలు పైడిమాంబ మరణమే సిరిమానోత్సవానికి నాంది పలికినట్లుగా చెపుతారు. పైడిమాంబ చిన్నతనం నుంచి అమ్మవారి భక్తురాలు. యుద్ధం ఇరు వంశాలకు మంచిది కాదని అపాలని ఆమె చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. తన అన్న పెద విజయరామరాజును హతమార్చేందుకు జరుగుతున్న కుట్రను తెలియచేసేందుకు బయలుదేరిన పైడిమాంబకు తాండ్రపాపా రాయుని చేతిలో పెద విజయరామరాజు మరణించారనే వార్త తెలుస్తుంది.యుద్ధం ఆపేందుకు తాను చేసిన ప్రయత్నాలు వృధా కావడం, ఆ యుద్ధంలోనే తన సోదరుడు మరణించడం ఆమె తట్టుకోలేకపోతుంది. తన మరణంతోనైనా యుద్దానికి ముగింపు పలికి సామరస్యంగా ఉండాలని కోరుకుంటూ%ౌా%తాను విగ్రహంగా మారి%ౌా%దేవిలో ఐక్యమైపోతున్నానని చెప్పి ఆమె పెద్దచెరువులో దూకి మరణిస్తుంది. ఇదే సిరిమానోత్సవం జరగడానికి కారణమైన తొలి సంఘటనగా భావిస్తారు.

## సిరిమానోత్సవానికి దారి తీసిన పరిస్థితులు..

పెద విజయరామరాజు చెల్లెలు పైడిమాంబ మరణమే సిరిమానోత్సవానికి నాంది పలికిందని పైడితల్లి అమ్మవారి ఆలయ అర్చకులు చెబుతారు. "పైడిమాంబ చిన్నతనం నుంచి అమ్మవారి భక్తురాలు. యుద్ధం ఇరు వంశాలకు మంచిది కాదని అపాలని ఆమె చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. తన అన్న పెద విజయరామరాజును హతమార్చేందుకు జరుగుతున్న కుట్రను తెలియచేసేందుకు బయలుదేరిన పైడిమాంబకు తాండ్రపాపారాయుని చేతిలో పెద విజయరామరాజు మరణించారనే వార్త తెలుస్తుంది".

అప్పటినుండి ఆమెను అమ్మవారిగా కొలుస్తూ ప్రతి ఏటా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 31నమంగళ వారం 60 అడుగుల నిడివి గల సిరిమాను రథం శిఖరంపై ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు ఆసీనులైన తరువాత మధ్యాహ్నం 3 గంటలకు చదురుగుడి నుంచి ఉత్సవం ప్రారంభమవుతుంది. చదురుగుడి నుంచి కోట వరకు మూడు సార్లు ప్రదక్షిణ చేస్తుంది.







పులివేషాలు, నృత్యాలతో పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగుల రథం ముందుకు సాగుతుంటే ప్రధాన ఆకర్షణగా రథానికి ముందు వరుసలో జాలరి వల, అంబారీ, పాలధార ఉంటాయి.

## దసరా తర్వాత వచ్చే మంగళవారం నాడు ఉత్సవం

కొందరు జాలర్ల సాయంతో పైడిమాంబను చెరువు నుంచి వెలికి తీసేందుకు అప్పట్లో పైడిమాంబ అనుచరుడిగా ఉన్న పతివాడ అప్పలనాయుడు ప్రయత్నం చేశారు. పెద్ద చెరువులో పైడిమాంబ విగ్రహారూపంలో కనిపిస్తుంది. దాన్ని తీసుకొచ్చి దగ్గర్లో ఉన్న తోటలో ఒక గుడికట్టి విగ్రహాన్ని ప్రతిష్టించారు. దీన్నే ప్రస్తుతం వనంగుడి అని పిలుస్తున్నారు. ప్రజలను కరువు, వ్యాధుల నుంచి కాపాడేందుకు విగ్రహ రూపంలో తాను దొరికిన రోజు నాడే తనకు ప్రతి ఏటా, దసరా తర్వాత వచ్చే మంగళవారం నాడు ఉత్సవం నిర్వహించాలని అమ్మవారు ఆజ్ఞాపించినట్లు స్థానికులు చెబుతారు. "వనంగుడి అడవిలో ఉండటంతో భక్తులు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని, తనకు మరో చోట గట్టు పై గుడి కట్టాలని అమ్మవారు రాజవంశీకుల కలలో కనపడి చెప్పారని చెబుతారు. దాంతో ప్రస్తుతం ఉన్న మూడు లాంతర్ల సెంటర్ దగ్గర మరో ఆలయం కట్టారు. దీనినే చదురుగుడి అంటారు" అని స్థానికులు తెలిపారు. "అమ్మవారు వెలిసిన వనం గుడి నుంచి ఆశ్వయుజమాసంలో చదురుగుడికి తీసుకుని వెళ్తారు. అక్కడ ఆరు నెలలున్న తర్వాత చైత్రమాసంలో ఇక్కడికి తీసుకొస్తారు. అంటే వనంగుడిలో ఆరు నెలలు, చదురుగుడిలో ఆరు నెలలు ఉంటారని భక్తుల నమ్మకం" అని ప్రశాంత్ చెప్పారు.

## అప్పలనాయుడు వారసులే అమ్మవారి పూజారులు

క్రీ.శ. 1757 ధాత నామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగ ళవారం నాడు విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు. పైడితల్లి విగ్రహాన్ని ప్రతిష్టించిన పతివాడ అప్పలనాయుడు తొలి పూజారిగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. అప్పటినుండి ఇప్పటివరకు అప్పలనాయుడు వారుసులే అమ్మవారి పూజారులుగా కొనసాగుతున్నారు. ముందుగా అమ్మవారి ఉత్సవాలు వనంగుడి దగ్గర నిర్వహించే వారు. 1924లో మూడు లాంతర్ల జంక్షన్ సమీపంలో మరోసారి అమ్మవారిని ప్రతిష్టించి చదురుగుడిని నిర్మించారు. వనం గుడిని అమ్మవారి పుట్టినింటిగా, ఊరి మధ్యలో నిర్మించిన చదురుగుడిని మెట్టినింటిగా భావిస్తుంటారు. చదురుగుడిలో అమ్మవారికి ఇరుపక్కలా ఘటాలు ఉండటం విశేషం. ఈ గుడిలోనే రావి, వేప చెట్ల సంగమ వృక్షం ఉంది. దీని మొదలులో అమ్మవారి సోదరుడిగా భావిం చే పోతురాజు పూజలందుకుంటూ ఉంటారు. చదురుగుడి దగ్గరే పైడితల్లి ఉత్సవాలు జరుగుతాయి. . ప్రస్తుత పూజారి బంటుపల్లి వెంకటరావు ఏడో తరంవాడు. ఈ పూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆశీర్వదిస్తారు.



## చింతమాను సిరిమానుగా ఎలా మారుతుంది

సిరిమానోత్సవానికి నెల రోజుల ముందు అమ్మవారు తమ కలలో కనిపించి సిరిమాను చెట్టు ఎక్కడుందో తెలియచేస్తారని సిరిమా నును అధిరోహించే పూజారి బంటుపల్లి వెంకటరావు చెప్పారు. ఈయన సిరిమానోత్సవానికి ఏడోతరం పూజారి. పైడిమాంబ విగ్రహాన్ని చెరువులో నుంచి బయటకు తీసిన పతివాడ వంశీయు లే ఇప్పటికీ ఈ ఆలయ పూజారులుగా ఉన్నారు.

“చింతచెట్టు మానునే సిరిమానుగా ఉపయోగిస్తాం. ఈ ఏడాది డెంకాడ పంచాయతీ చందకపేట గ్రామంలోని చందకవారి కల్లాలు దగ్గర చింతమాను చెట్టు ఉందని అమ్మవారు చెప్పడంతో అక్కడికెళ్లి ఆ చెట్టు యాజమానిని అడిగి తీసుకున్నాం. అక్కడ నుంచి పట్టుకొచ్చిన చింతమానును హుకుంపేటలో ఉన్న వడ్రంగులు సిరిమానుగా మారుస్తారు. ఈ సమయంలోనే భక్తులు హుకుంపేటలోనే అమ్మవారికి మొక్కులు చెల్లించడం, చింతమానును సిరిమానుగా మార్చడంలో నీళ్లు, పసుపు చల్లుతూ సాయం చేస్తారు” అని వెంకటరావు తెలిపారు.

హిందూ ఆలయాల్లో ధ్వజ స్థంభానికి చాలా ప్రాధాన్యం ఉంటుంది. వీటిని చెట్లమానుల నుంచే తయారు చేస్తారు. అయితే పైడితల్లి అమ్మవారికి ఉన్న రెండు ఆలయాలైన వనంగుడి, చదురు గుడిలో ధ్వజ స్థంభాలుండవు. దీంతో పైడితల్లి అమ్మవారు ధ్వజస్థంభాన్నే సిరిమాను రూపంలో ప్రజల దగ్గరికి తీసుకుని వెళ్తారు. దానిపై కూర్చున్న పూజారిని అవహించి ఆమె ప్రజలకు, రాజ కుటుంబీకు లకు ఆశీర్వాదం అందిస్తారు.

## ప్రధాన ఆకర్షణ రథాలే..

సిరిమానోత్సవంలో ప్రధాన ఆకర్షణ అందమైన రథాలే. సిరిమానుతో పాటే ఈ రథాలను కూడా తయారు చేయడం లేదా మరమ్మత్తులు, రంగులు వేయడం చేసే పని మొదలవుతుంది. ఇదంతా సిరిమాను పూజారి ఇంటి దగ్గరే జరుగుతుంది. ఇక్కడ తయారయ్యే రథాలు, వాటికి వేసే రంగుల వెనుక ఆసక్తికర విషయాలున్నాయి. సిరిమానోత్సవం అంటే రైతుల పండుగ. అలాగే చిన్నపెద్ద అని తేడా లేకుండా అంతా సమానమే చెప్పే ఉత్సవమే ఇది. అందుకు నిదర్శనం సిరిమానోత్సవంలోని రథాలే అని అంటారు రథాలను తయారు చేసే శ్రీనివాస్. ఈ రథాల తయారీలో వాడే రంగులకు కూడా ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ తయారయ్యే రథాలకు పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగుని వాడతారు. శుభానికి సూచికంగా చెప్పుకునే పసుపు, మహిళల బొట్టుకు గుర్తుగా ఎరుపు రంగు, రైతుల పండుగకు గుర్తుగా ఆకుపచ్చ రంగుని వాడతారు.

## తొలేళ్ల ఉత్సవం

రైతులు పాడిపంటలు బాగా ఉండాలని కోరుకుంటూ భూమి పూజ చేస్తుంటారు. సాధారణంగా ఉగాది సమయంలో కొన్ని ప్రాంతాల్లో రైతులు నాగళ్లతో తొలేళ్ల ఉత్సవాన్ని చేస్తారు. కానీ ఇక్కడ మాత్రం పైడితల్లి అమ్మవారి పండుగనే తొలేళ్ల ఉత్సవంగా జరుపుకుంటారు. సిరిమాను సంబరానికి ముందు రోజు తొలేళ్ల ఉత్సవం వైభవంగా జరుగుతుంది. సిరిమానోత్సవానికి ముందురోజు తొలేళ్లు నిర్వహిస్తారు. తొలి ఏరే తొలేళ్లగా మారింది. ఏరు అనగా నాగలి. తొలేళ్ల నాడు రాత్రి ప్రధాన పూజారి వెంకటరావు రైతులకు విత్తనాలు అందిస్తారు. వాటిని పొలాల్లో చల్లి నాగలితో భూమాతను తాకితే పంటలు సమృద్ధిగా పండుతాయనేది అనాదిగా వస్తున్న విశ్వాసం. తొలేళ్ల ఉషోదయం నుంచే పట్టణంలో పండగ సందడి నెలకొంటుంది. బంధువులు, స్నేహితులతో ప్రతి ఇల్లు కళకళలాడుతుంది. ఉత్సవం ముగిసిన తర్వాత సిరిమానును చిన్నచిన్న ముక్కలుగా చేస్తారు. దానిని రైతులు తీసుకుని వాటిని ఇంట్లో ఉంచుకుని పూజలు చేస్తారు. కొందరు తమ పొలంలో పూజించే చోట ఉంచుతారు. అలాగే విత్తనాలతో పాటు పొలంలో వీటిని విసురుతారు. అలా చేస్తే మంచి పంటలు పండుతాయని నమ్మకం.





## సిరిమానును ముక్కలు చేసి

%ప్రధాన ఉత్సవం రోజున సుమారు 60 అడుగుల పొడవుండే సిరిమాను చివరన పూజారి కూర్చున్న తర్వాత సిరిమాను పైకి లేస్తుంది. ఈ సిరిమాను మూడు లాంతర్ల జంక్షన్ నుంచి కోట వరకు మూడుసార్లు తిరుగుతుంది. రాజకుటుంబీకులు, ప్రముఖులు కోట బురుజు దగ్గర కూర్చుని అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారి రూపంగా భావించే సిరిమానును అధిరోహించిన పూజారి అందరికీ దీవెనలు అందిస్తారు. ఈ ఉత్సవాన్ని చూసేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్ ఘడ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా భక్తులు తరలివస్తారు.

## తెప్పోత్సవం,

. సిరిమానోత్సవం పూర్తయిన తర్వాత వచ్చే వరుస మంగళవారాల్లో తెప్పోత్సవం, ఉయ్యాలకంబాల ఉత్సవం జరుగుతుంది. అక్కడితో ఆ ఏడాది అమ్మవారి నెల రోజుల ఉత్సవాలు ముగుస్తాయి. ఈ ఉత్సవాన్ని తిలకిస్తే కోరిన కోర్కెలు ఈడేరు తాయని భక్తుల నమ్మకం. అందువల్లనే దూర ప్రాంతాల భక్తులు సైతం ఆ రోజున పట్టణానికి చేరుకుంటారు. సిరిమానోత్సవం రోజున ఆలయ పూజారిలోకి అమ్మవారు ప్రవేశించి ఊరేగుతారని భక్తుల నమ్మకం. సిరిమాను ఉత్సవంలో అమ్మవారిని దర్శించిన వారికి కోరిన కోర్కెలు తప్పక నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

## సిరిమానోత్సవం అక్టోబర్ 31న

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన శ్రీపైడితల్లి అమ్మవారి ఉత్స వాలకు అక్టోబర్ 4వ తేదీ ఉదయం 11.00 గంటలకు పందిర రాట వేయటంతో అంకురార్పణ జరుగగా, సిరిమానోత్సవం అక్టోబర్ 31న నిర్వహించనున్నట్లు, అసిస్టెంట్ కమిషనర్, ఆలయ ఏసీ, ఈఓ, కె.ఎల్. సుధారాణి పేర్కొన్నారు. తిథి, వార నక్షత్రాలను అనుసరించి నిర్ణయించిన ముహుర్తం ప్రకారం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15వ తేదీ వరకు నెల రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని ఈవో సుధారాణి తెలిపారు. అక్టోబర్ 25న అర్ధమండలి దీక్షలు ప్రారంభమవు తాయని, అక్టోబర్ 30న తొలేళ్ల ఉత్సవం ఉంటుందని, మరుసటి రోజు అక్టోబర్ 31న అంగరంగ వైభవంగా సిరిమానోత్సవం జరుగుతుందన్నారు. అలాగే నవంబర్ 7వ తేదీన పెద్దచెరువు వద్ద తెప్పోత్సవం, నవంబర్ 11వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు వనం గుడి నుంచి కలశ జ్యోతి ఊరేగింపు,14వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవం ఉంటుందని వివరించారు. నవంబర్ 15న ఛండీహోమం, పూర్ణాహుతితో వనంగుడి వద్ద దీక్ష విరమణతో ఉత్సవాలు ముగుస్తాయని సుధారాణి పేర్కొన్నారు.

విజయనగాన పైడితల్లి అమ్మవారు సర్వాలంకార శోభితురాలై భక్తులకు దర్శనమివ్వనున్నారు. పైడితల్లి అమ్మవారి దర్శనంకోసం తెలుగురాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని సిరిమానోత్సావాన్ని తిలకిస్తారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని మొక్కులను తీర్చుకుంటారు. పైడితల్లి అమ్మవారి జాతర సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అమ్మవారి జాతర ఉత్సవాల్లో పాల్గొనేందుకు చేరుకున్న బంధువులతో విజయనగరవాసుల ఇళ్లల్లో సందడి నెలకొంది.

పూసపాటి వంశీయుడు అశోక్ గజపతిరాజు పైడితల్లిని దర్శించుకోనున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు కుటుంబ సమేతంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని పైడితల్లి ఉత్సవాల్లో సిరిమానుకే ఒక ప్రత్యేకత ఉంది. లక్షలాది మంది సిరిమానును సందర్శించి భక్తిప్రపత్తులతో పూజలు చేస్తారు. ఉదయం 6 గంటల నుంచి బారులు తీరిన వరుసల్లో భక్తులు అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లిస్తారు. రాత్రి 9 గంటలకు హుకుంపేట నుంచి ఘటాలు ఆలయానికి వస్తాయి. మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మవారి పుట్టిల్లు కోటకు తరలిస్తారు. రాజవంశీయుల అర్చనల అనంతరం ఆ ఘటాలను తిరిగి ఆలయానికి తెస్తారు.

# తెలుగు గడ్డ నుంచి అయోధ్యకు బాలరాముడు..

అయోధ్యలో రామమందిరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి పలువురు ఈ నిర్మాణంలో భాగస్వాములవుతున్నారు. పది రోజుల క్రితం తెనాలికి చెందిన వాసదాస ఆశ్రమం నుండి మూల విరాట్ దిగువున ప్రతిష్టించనున్న యంత్రాన్ని అయోధ్యకు పంపించారు. ఇప్పుడు అదే మాదిరిగా అయోధ్య ఆలయంలో ప్రతిష్టించేందుకు బాల రాముడి విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి అయోధ్య పంపిస్తున్నారు.

అయోధ్య రామ మందిరంలో ఉపాలయాలు ఉన్నాయి. వివిధ దశల్లో రాముడి విగ్రహాలను ఇక్కడ ప్రతిష్టించనున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగానే బాల రాముడి విగ్రహాన్ని ఆళ్లగడ్డలో తయారు చేశారని చెప్పారు. ఆళ్లగడ్డ నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లో రాముడి విగ్రహాన్ని భక్తులు దర్శనార్ధం ప్రదర్శించి ఆ తర్వాత



అయోధ్యకు తరలించనున్నట్లు తెలిపారు.

ఆళ్లగడ్డ నుండి బయలు దేరిని బాల రాముడి విగ్రహం గుంటూరు రామ నామ క్షేత్రం, అంగలకుదురు వాసదాస స్వామి ఆశ్రమం, భద్రాచలం, హైదరాబాద్ మీదుగా అయోధ్యకు చేరుకుంటుదని పీఠం నిర్వాహకులు చెప్పారు. గుంటూరు రామ నామ క్షేత్రం, అంగలకుదు-రులో బాల రాముడి విగ్రహానికి భక్తులు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. రోడ్డు కిరువైపులా నిలబడి పూలు జల్లుతూ బాల రాముడి దర్శనం చేసుకున్నారు.

రెండు మూడు రోజుల్లో బాల రాముడి విగ్రహం హైదరాబాద్ చేరుకుంటుందని అనంతరం విగ్రహాన్ని అయోధ్యకు తరలించనున్నట్లు వాసదాసస్వామి పీఠం నిర్వాహకులు తెలిపారు.

# పేపర్ లెస్ పోలీస్.. దేశంలోనే తెలంగాణ పోలీసులు భేష్..

. పొట్టు కూర్చిన పొయ్యికి ఒకటి రొండు కట్టెలుంటె బస్.. వంటకు ఢోకాలేనట్టే..

పొట్టు పొయ్యి కూర్చటం అదో పెద్ద కళయ్యో..అందులో మనకు చెయ్యి తిరిగేంత శిక్షణ ఇచ్చింది మాఅమ్మమ్మ.. దాని విధానమేంటో వంటల చానెళ్లలో అమ్మలక్కలు చెప్పినట్టు చెపుతా విని నోట్ చేసుకోండి.. నేల మీద కాళ్ళు బార్లా సాపుకొని కూర్చోవాలి..అంతకు ముందే బొచ్చెలో పొయ్యికి పట్టేంత పొట్టును, ఒకరోకలిని, ఒక గొట్టం ను సిద్ధం చేసుకోవాలి.. పొట్టును నీళ్ళు చిలకరిస్తూ కొద్దిపాటి తేమగా తయారు చేయాలి నీళ్ళు మరీ ఎక్కువైతే పొయ్యి మండదు ముందే చెబుతున్నా..ఇక ఆతరువాత..అప్పటికే కాళ్లు బారసాపి ఉంటాం కదా పొయ్యినోటికి ఒకపాదంతో బయటవైపున మూసి లోనవైపున కాగితం అడ్డు పెట్టాలి.. ఇప్పుడు రోకలిని పొయ్యిలో మధ్యగా నిలబెట్టి దాన్ని ఎడమ చేత్తో కదలకుండా నిలబెట్టిన స్థానం మారకుండా పట్టుకోవాలి బాగాకలిపిన పొట్టును పొయ్యిలోని ఆరోకలి చుట్టూ నింపుతూ గొట్టంతో బలంగా కూరవాలి.. అలా పొట్టు పొయ్యి పైగానికి వచ్చేదాక చేయాలి..

వానాకాలం ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అందరి ఇళ్ళల్లో నెలనుంచి మూడు నెలలకు సరిపడా కట్టెలు, పొట్టు నిల్వాలు ఉండేవి.. వెంకటగిరి గేటుకు అటుపక్కన టింబర్ డిపోల పేరుతో కట్టెల మండెలు ఉండేవి.. ఇవి కాక వీధుల్లో చిన్న చిన్న కట్టెల మండెలు ఉండేవి రొండు నుంచి అయిదు కిలోల వరకు కట్టెలను అక్కడి నుంచి తెచ్చుకునేటోళు .. ఇలాంటి పనులు ఇళ్ళల్లోని పిల్లలే ఎక్కువ చేసేవాళ్ళు.. రెండు చేతులను వెల్లకిలా ముందుకు చాపితే మండెలోని వాళ్ళు మాచేతులపై




కట్టెలను అమర్చేవాళ్లు..అలావాటిని మేం ఇళ్ళకు చేర్చేవాళ్లము.. ఇంటికొచ్చేసరికల్లా చేతులు ఎర్రగా కందిపోయి అచ్చులు పడేవి.. పాతిక కిలోలనుంచి క్వింటాళ్ల దాక పెద్ద మొత్తంలో కట్టెలు కావలస్తే పటేల్ టింబర్ డిపో నుంచి ఎక్కువమంది తెచ్చుకునేవారు.. మేం కూడా యాభయ్ బస్తాల పొట్టు , రొండు క్వింటాళ్ళ కట్టెలు తెచ్చేవాళ్ళం.. చినిగిన బస్తాలను కత్తిరించి పట్టాలా తయారు చేసేవాళ్ళం సాయమాన లో రొండు గోడల మూలన కిందినుంచి పైకి ఒక అర్ర తయారు చేసేటోళ్ళం.. గాదెలో వడ్లు నిల్వ చేసిన విధంగా అందులో పొట్టును భద్రంగా దాచుకునేటోళ్ళం.. అంతకన్నా నిల్వచేసుకునే సంపదలేమీ లేనివాళ్లం.. అర్రలో పొట్టు, మూలన కట్టెలుంటే ఎంత వానల్లనైనా ‘ హమ్మయ్యా..వంట చింతలేదు ‘అనుకునే అల్పసంతోషులు..

ఎండ డిగ్రీలెన్ని పెరిగినా ఏం మొరగదు.. మూసుకున్న ఏసీ తలుపుల వెనుక డ్రెస్సింగ్ టేబుదద్దంలో పులిబొమ్మనూహించుకునే పిల్లి నగరం .. వాన ముసురు మీద గరం పంజా విసురుతూ మీసాల మేడ వాసాల మిద్దెల మీద బట్టలారటం లేదనే అక్కసు తప్ప తన బురదపాదాలు నడిచొచ్చిన పల్లెల్లో పంటలెట్ట పండుతాయనే సోయి చూపదు.. జొమాటో ఫోర్కు, స్విగ్గీ స్పూన్లు బెల్లుకొట్టి తలుపుతట్టి బిర్యానీ తినిపించటమే దానికి తెలుసు.. జీరో సైజ్ స్లిం బ్యూటీ మెట్రోది మెతుకంత గొంతు, అట్టాంటి మెతుకుపుట్లెన్నో పండించాల్సిన బువ్వ సట్టి సరం పల్లెది .. పబ్బుల్లో, గబ్బుల్లో సోయి తప్పిన డ్రగ్ ఎడిక్ట్ మెదళ్లనగరం సిమెంటు రోడ్లమీద వరదని పొలం మట్టిలో నీటినీ తన నల్లద్దాల కంటి సెంటీమీటర్ తో ఒకేలా కొలుస్తుంటుంది.. పత్రికలకు తాటిపళ్లు నగరాన్ని ముంచిన వాన అని కాస్తాయ్ కానీ పొలాలను పదునెక్కించిన వాన, దమ్ములకు సరిపడా నీళ్ల గాదెలు నింపిన వాన అని కాదు.. కానీ మా వాడకట్టోళ్ళు అట్లగాదు..

వానొస్తుంటే ‘ అర్జనా..అర్జనా ‘ అంటూనే ఇది ఏకార్తె, ఎంత వానకురవాలి ఎంత కురిస్తే రైతన్నకు లాభమో లెక్కకట్టే మనుషులున్న మంచికాలం అది.. కంచాల్లో మెతుకుల్ని కలుపుకుంటున్నప్పుడు ‘ ఎండనక వాననక రైతులు ఎంత శెమటొడిస్తెనో మన నోటికాడికి ఈబువ్వొచ్చేడిది ‘ అని ముద్దను కళ్ళకద్దుకుంటూ అన్నదాతకు ‘ధాన్య ‘వాదాలు అర్పించెటోళ్లు..

# అసిడిటీతో బాధపడుతున్నారా.?

మారుతోన్న జీవన విధానం, తీసుకుంటున్న ఆహారంలో మార్పుల కారణంగా అసిడిటీతో బాధపడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మనం తీసుకున్న ఆహారం జీర్ణం కావడంలో శరీరంలో ఉత్పత్తి అయ్యే యాసిడ్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిసిందే. అయితే మోతాదుకు మించి యాసిడ్ ఉత్పత్తి అయితే అసిడిటీ సమస్య వస్తుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడంతో పాటు, కడుపులో మంట, నొప్పి, వాంతులు వంటి సమస్యలు వెంటాడుతుంటాయి. ఇలాంటి వారిలో నిత్యం పుల్లటి తేన్పులతో పాటు కడుపులో మంటగా ఉంటుంది. దీంతో వెంటనే వైద్యులను సంప్రదించి మందులను వాడుతుంటారు. అయితే అసిడిటీని కొన్ని న్యాచురల్ పద్ధతుల్లో కూడా తగ్గించుకోవచ్చు. ఇంతకీ ఇన్‌స్టాంట్‌గా అసిడిటీ లక్షణాలను తగ్గించుకోవాలంటే ఎలాంటి విధానాలు పాటించాలో ఇప్పుడు చూద్దాం..

అసిడిటీ కారణంగా కడుపు మంటగా ఉంటే పాలను తాగడం వల్ల వెంటనే ఉపశమనం లభిస్తుంది. అయితే పాలను ఫ్రిడ్జ్‌లో పెట్టుకొని చల్లటి పాలను తాగితే మరింత మెరుగైన ప్రయోజనం పొందొచ్చు. దీంతో అసిడిటీ నుంచి వెంటనే ఉపశమనం పొందొచ్చు. పాలలోని కాల్షియం కడుపులో ఆమ్లం ఉత్పత్తిని నిరోధిస్తుంది. దీంతో కడుపులో మంట, నొప్పి నుంచి వెంటనే ఉపశమనం లభిస్తుంది. కాబట్టి కడుపులో మంటగా ఉంటే వెంటనే చల్లటి పాలను తాగాలి.

అసిడిటీకి చెక్ పెట్టడంలో సెలెరీ కూడా ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఈ వెజిటేబుల్‌తో అసిడిటీ నుంచి వెంటనే ఉపశమనం లభిస్తుంది. ఇందులోని క్రియాశీల ఎంజైమ్‌లు, రసాయనాలు కడుపు సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఇది కడుపులో యాసిడ్ ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఆకుకూరల వినియోగం యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యల నుంచి ఉ పశమనం కలిగిస్తుంది, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్‌లో ఉండే మాలిక్ యాసిడ్ అసిడిటీని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కడుపులో యాసిడ్ స్రావాన్ని తగ్గిస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నీటిలో కలిపి తాగడం వల్ల ఎసిడిటీ వల్ల కలిగే మంట, నొప్పి తగ్గుతాయి. జీర్ణక్రియను



మెరుగుపరిచే ప్రోబయోటిక్స్ కూడా ఇందుల ఉన్నాయి. దీన్ని రోజూ తాగితే అసిడిటీ అదుపులో ఉంటుంది.

తులసి ఆకులు కూడా అసిడిటీకి దివ్యౌషధంగా ఉపయోగపడుతుంది. తులసిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అసిడిటీని తరిమికొడతాయి. ఇది కడుపులో యాసిడ్ ప్రభావాన్ని తగ్గించి కడుపుని ప్రశాంతంగా ఉంచుతుంది. కొన్ని తులసి ఆకులను గ్రైండ్ చేసి నీటిలో కలుపుకుని తాగడం వల్ల ఎసిడిటీ సమస్య నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది. దీని రెగ్యులర్ ఉపయోగం అసిడిటీని నియంత్రించడంలో సహాయపడుతుంది.

# సినిమా రివ్యూ

మాస్ మహారాజా రవితేజ హీరోగా లక్ష్మీ మంచు 'దొంగాట', రాజ్ తరుణ్ 'కిట్టూ ఉన్నాడు జాగ్రత్త' ఫేమ్ వంశీ దర్శకత్వం వహించిన సినిమా 'టైగర్ నాగేశ్వరరావు'. ఆంధ్ర రాబిన్ హుడ్ స్టూవర్టుపురం నాగేశ్వరరావు బయోపిక్ ఇది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలైంది.

**కథ** : ఎవరినైనా కొట్టే ముందు, దేనినైనా కొట్టేసే ముందు చెప్పి మరీ చేయడం స్టూవర్టుపురం నాగేశ్వర రావు (రవితేజ)కు అలవాటు. ఎనిమిదేళ్ళ వయసులో తండ్రి తల నరకడం నుంచి మొదలు పెడితే... ఎమ్మెల్యే యలమంద (హరీష్ పేరడీ), సీఐ మౌళి (జిష్షు సేన్ గుప్తా) ప్రాణాలు తీసే వరకు నాగేశ్వర రావు జీవితంలో ఏం జరిగిందనేది సినిమా కథ.

స్టూవర్టుపురం నేపథ్యం ఏమిటి? తండ్రి తలను నాగేశ్వర రావు ఎందుకు నరికాడు? అతను ప్రేమించిన ఉత్తరాది అమ్మాయి సారా (నుపుర్ సనన్) ఏమైంది? మరదలు మణి (గాయత్రి భరద్వాజ్)తో పెళ్లి వెనుక ఏం జరిగింది? దోచుకున్న డబ్బుతో నాగేశ్వరరావు ఏం చేశాడు? 'టైగర్'గా ఎలా మారాడు? ఏకంగా ప్రధానమంత్రి (ఇందిరా గాంధీ) ఆఫీసుకు వెళ్లి ఏం సవాల్ చేసిన వచ్చాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ** : స్టూవర్టుపురం నాగేశ్వరరావు గజదొంగ అని ప్రజలకు తెలుసు. అతను దొంగతనం ఎలా చేసేవాడు? అతని వ్యక్తిగత జీవితం ఏమిటి? అనేది తెలియదు. అందుకని, అతని జీవితంపై సినిమా కావడంతో 'టైగర్ నాగేశ్వరరావు' మీద ఆసక్తి నెలకొంది. దాన్ని మరింత పెంచేలా సినిమా ప్రారంభమైంది. అయితే... అది చివరి వరకు కంటిన్యూ కాలేదు.

'టైగర్ నాగేశ్వరరావు' లో దర్శకుడు వంశీ చెప్పిన విషయాల్లో రెండు అంశాలు ప్రేక్షకులకు రిజిస్టర్ అవుతాయి. ఒకటి... దొంగతనం, దోచిన డబ్బు మీద కన్నేసిన శత్రువుల మీద ఊచకోత! రెండు...



వ్యక్తిగత జీవితం! సినిమాలో ప్రారంభమే దొంగతనాలు చూపించారు. బాల్యంలో తండ్రి తల నరకడం గానీ, ట్రైన్ రాబరీ సీన్ గానీ గూస్ బంప్స్ తెప్పిస్తాయి. అయితే... అంత హై ఇచ్చిన తర్వాత వచ్చే ప్రేమకథ ఆసక్తిగా లేదు. ఆ కథ చెప్పడానికి ఎక్కువ టైమ్ తీసుకున్నారు. అది కొంచెం ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టింది. హై స్పీడులో వెళుతున్న బుల్లెట్ ట్రైనుకు బ్రేకులు వేసినట్లు అయ్యింది. ఇంటర్వెల్ తర్వాత గజదొంగలో మంచి మనిషి మీద కథలో ఫోకస్ చేయడంతో వేగం మరింత తగ్గింది. నాగేశ్వరరావు జీవితంలో మరో కోణం చూపించడంతో కొన్ని సన్నివేశాలు రిపీట్ లో చూసినట్టు అనిపిస్తుంది. రవితేజకు, ఊరి ప్రజలకు మధ్య అనుబంధాన్ని పూర్తి స్థాయిలో ఆవిష్కరించలేదు. అందువల్ల, పతాక సన్నివేశాల్లో బలమైన సంఘర్షణ కనిపించలేదు. రవితేజ ఆశయాన్ని ప్రేక్షకులు ఫీలయ్యేలా క్లైమాక్స్ లేదు.

ఏమాటకు ఆ మాట చెప్పుకోవాలి... సినిమాలో యాక్షన్ సీక్వెన్సులను బాగా డిజైన్ చేశారు. రవితేజ కూడా హుషారుగా చేశారు. అయితే... పుచ్చకాయలను నరికినట్లు ఫ్యాక్టరీలో మనుషుల తలలు నరికే సీక్వెన్స్ కొంచెం అతిగా ఉంటుంది. పాటలు గుర్తుంచుకునేలా లేవు. ఎఫెక్టివ్ రీ రికార్డింగ్ ఉంటే బావుండేది. విజువల్ ఎఫెక్ట్స్ బాలేదు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ నాగేశ్వరరావు టైమ్ పీరియడ్ తెరపైకి తీసుకు రావడంలో హెల్ప్ అయ్యింది.

**నటీనటులు ఎలా చేశారంటే :**

ఆకలితో ఉన్న పులి వేటాడటం మొదలు పెడితే ఎలా ఉంటుందో... నాగేశ్వరరావు పాత్రలో రవితేజ నటన కూడా ఆ విధంగా ఉంది. రవితేజ పేరు చెబితే హుషారుకు మారుపేరు అన్నట్లు దర్శక రచయి-ంతలు ఆయన పాత్రలు డిజైన్ చేస్తున్నారు. రియల్ లైఫ్ క్యారెక్టర్ కావడం, అందులో వైవిధమైన భావోద్వేగాలు ఉండటంతో కొత్త రవితేజ కనిపించారు. టెక్నాలజీ ఉపయోగించి కొన్ని సన్నివేశాల్లో టీనేజ్ రవితేజను చూపించారు. ఆ విజువల్స్ విషయంలో ఇంకొంచెం కేర్ తీసుకోవాల్సింది.

హీరోయిన్లు నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ %ఽ% వేశ్య పాత్రలో కనిపించిన అనుకీర్తి వ్యాస్ అందంగా కనిపించారు. తమ తమ పాత్రల పరిధి మేరకు నటించారు. గ్లామర్ షో చేశారు. గాయత్రికి క్లైమాక్స్‌లో ఎమోషనల్ సీన్స్ చేసే అవకాశం లభించింది. ఆ ఛాన్సును ఆవిడ సద్వినియోగం చేసుకున్నారు.

అనుపమ్ ఖేర్, మురళీ శర్మ, నాజర్, 'ఆడుకాలం' నరేన్ వంటి టాలెంట్ ఉన్న ఆర్టిస్టులు సినిమాల్లో ఉన్నారు. ఆయా పాత్రలకు వాళ్ళ వల్ల వెయిట్ పెరిగింది. అంతే తప్ప... వాళ్ళకు సవాల్ విసిరే క్యారెక్టర్ కావు అవి. హేమలతగా రేణూ దేశాయ్ కనిపించారు. సీఐ మౌళిగా జిష్షు సేన్ గుప్తా, యలమంద పాత్రలో హరీష్ పేరడీ చక్కటి విలనిజం చూపించారు.

**చివరగా చెప్పేది ఏంటంటే :**

తన నటనతో రవితేజ ప్రేక్షకుల మనసు దోచుకోవడం ఖాయం. కానీ, బాక్సాఫీస్ బరిలో వసూళ్ళనూ %ఽ% ప్రేక్షకుల మనసులనూ సినిమా దోచుకోవడం కష్టమే. కథ, కథలో ఎమోషన్స్ బావున్నప్పటికీ... స్లో నేరేషన్ చాలా ఇబ్బంది పెడుతుంది. రవితేజ వీరాభిమానులను సినిమా మెప్పిస్తుంది. క్రాక్', 'ధమాకా' తప్పిస్తే... ఈ మధ్య కాలంలో రవితేజ సోలో హీరోగా నటించిన సినిమాలు ఏవీ బాక్సాఫీస్ దగ్గర సరైన విజయాలు అందుకోలేదు. ప్రేక్షకులను మెప్పించలేదు. 'రామారావు ఆన్ డ్యూటీ', 'ఖిలాడీ', 'రావణాసుర' సినిమాలతో పోలిస్తే 'టైగర్ నాగేశ్వరరావు' బెటర్ ఫిల్మ్! మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. అయితే... టీజర్, ట్రైలర్ ద్వారా ఏర్పడిన అంచనాలను అందుకోవడంలో ఓ అడుగు వెనుక ఉంటుంది.

హిమచల్ ప్రదేశ్‌లోని థియోగ్ ప్రాంతంలో కాఫీ షాప్ పెట్టుకొని భార్య, ఇద్దరు పిల్లలతో సాధారణమైన జీవితం గడిపే పార్తీబన్ (విజయ్) జీవితంలో కొన్ని ఊహించని సంఘటనలు చోటు చేసుకొంటాయి. అప్పటి వరకు ప్రశాంతమైన లైఫ్‌ను కొనసాగిస్తున్న పార్తీబన్ ఫ్యామిలీ మనుగడకు ముప్పు ఏర్పడుతుంది. పార్తీబన్‌ను చూసి లియో (విజయ్)గా భావించి.. ఆయనను, అతడి కుటుంబాన్ని చంపేందుకు ఆంథోని దాస్ (సంజయ్ దత్), హరోల్ దాస్ (అర్జున్ సర్జా) ప్రయత్నిస్తుంటారు. పార్తీబన్ లైఫ్‌లో చోటు చేసుకొన్న సంఘటనలు ఏమిటి? ఆయన కుటుంబ సభ్యులను గుండాలు ఎందుకు వెంటాడుతుంటారు? తన కుటుంబాన్ని రక్షించుకొనేందుకు పార్తీబన్ ఎంతకు తెగించాడు? ఇంతకు లియో ఎవరు? లియో కారణంగా పార్తీబన్‌కు, ఆయన ఫ్యామిలీకి ఎలాంటి కష్టాలు వచ్చిపడ్డాయి. పార్తీబన్ కుటుంబాన్ని ఆంథోని, హరోల్ దాస్ ఎందుకు వెంటాడారు? పార్తీబన్, లియో ఒకరేనా? చివరకు తనకు ఎదురైన సమస్యలను పార్తీబన్ ఎలా ఎదురించాడు?ఆంథోని, హరోల్ దాస్‌ను ముఠా నుంచి ఎదురైన పరిస్థితులను ఎలా పరిష్కరించుకొన్నాడు? అనే ప్రశ్నలకు సమాధానమే లియో సినిమా. విజయ్ హై ఎనర్జీ ఎంట్రీతో ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్‌తో లియో సినిమా ఇంట్రెస్టింగ్‌గా మొదలువుతుంది. పార్తీబన్ కాఫీ షాప్‌లో జరిగిన సంఘటనలు, ఆ సంఘటన కారణంగా భార్య, కొడుకు, కూతురు ప్రాణాలు ముప్పు ఏర్పడటంతో కథ హై ఎమోషనల్ జోన్‌లోకి వెళ్తుంది. ఇక జోషి ఆండ్రూస్ (గౌతమ్ వాసుదేవ మీనన్) క్యారెక్టర్ ఎంట్రీతో యాక్షన్ స్థాయి మరింత పెరుగుతుంది. పార్తీబన్ ఫ్యామిలీని, గుండాలు వేటాడటం లాంటి సంఘటనలతో సినిమా ఫుల్ మాస్, కమర్షియల్ సినిమా అని అర్థమవుతుంది. ఇక ఇంటర్వెల్‌కు ముందు ఆంటోని దాస్ (సంజయ్ దత్) ఎంట్రీతో మంచి ట్విస్టుతో ఫస్టాఫ్ ముగుస్తుంది. ఫస్టాఫ్ విషయానికి వస్తే.. సీన్లలో మంచి ఎనర్జీ, జోష్, స్క్రీన్ ప్లే పరుగులు పెట్టిస్తుంది. సెకండాఫ్‌లో ట్విస్టులు: ఇక సెకండాఫ్‌లో ఆంటోని, హరోల్ దాస్‌కు సంబంధించిన ఫ్లాష్ ఎపిసోడ్‌లో గ్యాంగ్‌స్టర్




డ్రామా మరింత క్యూరియాసిటిని పెంచేస్తుంది. కాకపోతే కథ అక్కడక్కడే ప్రీ క్లైమాక్స్ వరకు తిరగడం కొంత బోర్ కొట్టినట్టు అనిపిస్తుంది. కాకపోతే ఎలిసా దాస్ ( మడోన్నా సెబాస్టియన్) ఎపిసోడ్ ఎమోషనల్‌గా ఉంటుంది. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ వరకు సినిమా ట్విస్టులు, సన్నివేశాల్లో కొత్తదనం కేక పెట్టించేలా ఉంటుంది. లోకేష్ రాజ్ రాసిన కథ, కథనాలు సినిమాకు మరింత బలంగా మార్చాయి.

**నటీనటుల విషయానికి వస్తే..**

విజయ్ బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్ ఫ్యాన్స్‌కు కిర్రాక్ అనిపిస్తుంది. హై ఎనర్జీతో చేసిన ఫైట్స్, ఎంట్రీ సీన్‌లో హైనా అనే జంతువుతో చేసి యాక్షన్ ఎపిసోడ్ సినిమాకు కీలకంగా మారింది. ఎమోషన్స్ పరంగాను, అలాగే యాక్షన్ పరంగాను విజయ్ మరోసారి చెలరేగిపోయాడు. రొటిన్‌కు భిన్నంగా త్రిషా గ్లామర్ పాత్రలో కాకుండా ఇద్దరు పిల్లల తల్లిగా భావోద్వేగమైన, భారమైన పాత్రలో ఒదిగిపోయింది. మడోన్నా సెబాస్టియన్ ఓ కీలక పాత్రలో మంచి ఫెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకొన్నది. పోలీస్ కానిస్టెబుల్ నెపోలియన్ పాత్రలో జార్జ్ మార్యన్ పెర్ఫార్మెన్స్‌కు పెద్దగా స్కోప్ లేకపోయినా ప్రజెన్స్ గుర్తుండి పోతుంది. ఇక లియో సినిమాకు సంజయ్ దత్, అర్జున్ సర్జా, గౌతమ్ వాసుదేవన్ పాత్రలు మరింత స్ట్రెంత్‌ను ఇచ్చాయి. విజయ్ పాత్ర చుట్టు తిరిగే ఈ మూడు పాత్రలు ఫెర్ఫార్మెన్స్ బ్రహ్మాండంగా ఉంటుంది. ఖల్ నాయక్ సంజయ్ దత్ మరోసారి మంచి పాత్రతో దక్షిణాది ప్రేక్షకులకు మరింత చేరువయ్యాడు. అలాగే అర్జున్ సర్జా సెకండాఫ్‌లో తన పాత్రతో డామినేషన్ చూపించాడు. గౌతమ్ వాసుదేవ్ మీనన్.. హుందాగా తన పాత్రతో మరోసారి ఆకట్టుకొంటాడు. విజయ్ స్నేహితుడిగా మన్సూర్ ఆలీ ఖాన్ కూడా ఫర్వాలేదనిపిస్తారు.

**లియో టెక్నికల్ విషయానికి వస్తే..**

మూవీని హై రేంజ్‌కు తీసుకుపోవడంలో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన పాత్ర పోషించాయి. అనిరుధ్ మరోసారి సన్నివేశాలను తన బీజీఎంతో బాగా ఎలివేట్ చేశారు. సినిమా అత్యంత బలంగా అనిరుధ్ మ్యూజిక్ నిలిచింది. ఈ సినిమాకు నిడివి కొంత మైనస్. 10 నుంచి 15 నిమిషాలు తగ్గించి ఉంటే సినిమా ఇంకా బెటర్ ఫీల్ వచ్చి ఉండేది. ప్రొడక్షన్ వ్యాల్యూస్ హై రేంజ్‌లో ఉన్నాయి. ఫైనల్‌గా:

లియో సినిమా గురించి ఫైనల్‌గా చెప్పుకోవాలంటే.. ఫ్యామిలీ ఎమోషన్స్, సిస్టర్ సెంటిమెంట్‌తోపాటు యాక్షన్‌తోసాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ సినిమాలో మితిమీరిన హింస, రక్తపాతం మైనస్‌గా కనిపిస్తాయి. ఎప్పటి లానే లోకేష్ కనకరాజ్ తన గ్యాంగ్ స్టర్ కాన్సెప్ట్‌తో తుపాకుల మోత మోగించాడు. కమర్షియల్ ఎలిమెంట్స్, అడుగడుగున యాక్షన్ సన్నివేశాలు మాస్ ప్రేక్షకులను అలరిస్తాయి. మల్టీ ప్లెక్స్ ఆడియెన్స్‌తోపాటు బీ, సీ సెంటర్ల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే అంశాలు బాగానే ఉన్నాయి. అవన్నీ వర్కవుట్ అయితే భారీ విజయం సాధించడానికి చాన్స్ ఉంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా బాక్సాఫీస్ సత్తా ఏమిటో తెలుస్తుంది.

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడుప్పుగంటి
పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com




# 22.10.2023 నుంచి 28.10.2023 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు, భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలోశ్రమ బాధ్యతలు అధికంగా ఉంటాయి అలంకరణ శ్రద్ధ పెరుగుతుంది. విద్యార్థులకు హాస్టల్ కొరకు ప్రయత్నాలు చేస్తారు. వృత్తిపరంగా దూర ప్రదేశాలకు నూతన ప్రయత్నాలు చేస్తారు, గృహ వాహన కొనుగోలు అంశముల పట్ల గట్టిగా కృషి చేస్తారు. స్వగ్రామ ప్రయాణం కొరకు చర్చలు. భాగస్వామ్య అంశముల పట్ల తగు జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. ఆత్మీయ బంధువుల రాక, సందడి, ఉత్సాహంగా ఉంటారు ఖర్చులధికం. వారం మధ్యలో ఎదురుచూస్తున్న వృత్తిపరమైన వార్త, దూర ప్రదేశాలకు ఆహ్వానం, మిత్రుల కలయిక, ఆకర్షణీయంగా మాట్లాడి అందర్నీ ఆకట్టుకుంటారు.



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలోదూర ప్రయాణాలు విదేశాల్లో ఉండే వ్యక్తులతో చర్చలు. విద్యార్థులు ఉన్నత విద్య కొరకే చేయు ప్రయత్నాలు, రావలసిన రుణములను అందుకుంటారు. తండ్రి ఆరోగ్యం పైన శ్రద్ధ. ఆధ్యాత్మిక స్థల సందర్శన. ఖర్చులు అధికంగా ఉంటాయి. విందు వినోదాల్లో పాల్గొంటారు. చమత్కారంగా వింతగా విద్దూరంగా మాట్లాడుతూ అందరినీ ఆకర్షించు కుంటారు గుర్తింపు గౌరవం పొందుతారు. విశ్రాంతి కొరకు రిసార్ట్ మొదలైన ప్రదేశాలకు ప్రణాళికలు వేసుకుంటారు. శ్రమకి తగిన ఫలితాన్ని పొందుతారు. జాయింట్ వ్యాపారాలని విస్తరించడానికి ప్రయత్నాలు చేస్తారు కంటి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి.



## మిథున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ప్రయాణం తాత్కాలికంగా వాయిదా పడతాయి. వాగ్దానాలు సమయానికి నిర్వర్తించడంలో కొంత ఆలస్యాలు. ముఖ్యమైన పనులలో , ఆదాయములో, ఆరోగ్య అంశములలో కొంత ఆటంకాలు, బంధువులతో, ఆత్మీయ వ్యక్తుల విమర్శలకు గురికాకుండా మంచిగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలి. భాగస్వామితో అపార్థములు రాకుండా వ్యవహరించాలి. ఆహార విషయంలో ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కుటుంబ పెద్దల గురువుల సంప్రదింపులు. వారం మధ్యలో. ఉన్నత సహకారములు ముఖ్య పనుల నిమిత్తము ఆశిస్తారు.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో నిర్ణయాలు కొంత వరకు బాగుంటాయి, విదేశాలలో ఉండే బంధుమిత్రుల కలయిక. విద్యార్థులకు అభివృద్ధి. దూర ప్రదేశాల్లో ఉండే మిత్రులతో దీర్ఘకాలిక చర్చలు. సామర్థ్యం బాగుంటుంది. ఆకర్షణీయంగా ఉంటారు. గుర్తింపు గౌరవం. వ్యాపారపరమైన నూతన నిర్ణయాలు. వృత్తిపరమైన అభివృద్ధి కొరకు శ్రమ అధికము. వారం మధ్యలో వృత్తిపరంగా కొత్త వ్యక్తుల పరిచయాలు, సంతానానికి అభివృద్ధికరంగా ఉంటుంది , వారి వల్ల మీ గుర్తింపు గౌరవం పెరుగుతుంది. స్థిరాసుల మీద పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నాలు చేస్తారు మీ మాట విలువ బాగుంటుంది. పోటీలలో నెగ్గుతారు.



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలోకృషి శీలత పెరుగుతుంది శత్రువులపై ఆధిపత్యం సంపాదిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. ముఖ్య విషయాలలో వైద్యులను సంప్రదిస్తారు. భాగస్వామ్య సంబంధాలు మెరుగుపడతాయి. సంతాన విద్యా నిమిత్తం ఖర్చులు, భాగస్వామికి గుర్తింపు గౌరవం. ముఖ్య వ్యవహారాల గురించి చర్చలు జరుగుతాయి ఆదాయం బాగుంటుంది ఖర్చులు అధికమైనప్పటికీ అనుకున్న సమయానికి రావలసిన ధనము చేకూరుతుంది. సాంఘిక సంబంధాలు మెరుగుపడతాయి. దూర ప్రయాణాలు చేస్తారు. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన ఆనందాన్నిస్తుంది. వారం మధ్యలో వాహన కొనుగోలుకై ప్రయత్నాలు.



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో సంతాన విషయంలో నూతన నిర్ణయాలు తీసుకుంటారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది దూర ప్రాంతాల నుంచి ప్రత్యేక ఆహ్వానాలు అందుకుంటారు, గృహ సంబంధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకర్షణీయంగా సౌమ్యంగా మాట్లాడి అనుకున్న పనులు సాధిస్తారు. ఉపాసన బలం పెంచుకొని ప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల కొరకు ఖర్చులు అధికంగా ఉంటాయి. చిన్ననాటి మిత్రులను కలుస్తారు విందు వినోదాలు పాల్గొంటారు, ముఖ్యమైన సమావేశాలకు హాజరవుతారు. ఆభరణాల కొనుగోలుకే ఆసక్తి చూపిస్తారు. భాగస్వామికి దూర ప్రదేశాలలో నూతన వృత్తి కొరకు అవకాశాలు,



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోనూతన విషయాలు తెలుసుకుంటారు, సమయానికి ఆహార స్వీకరణ ఉంటుంది. వాహన కొనుగోలు విషయంలో సోదరుని సంప్రదిస్తారు. విద్యార్థులు విద్య పైన శ్రద్ధ చూపిస్తారు. మీ చుట్టూ, వృత్తి పరంగా వాతావరణం కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాలలో, సామాజిక సంబంధాలలో వీలైనంత నిదానం అవసరం. స్థిరాస్తుల విషయంలో నూతన పెట్టుబడుల కొరకు చేయు ప్రయత్నాలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది. సంతానముతో అభిప్రాయ భేదములు రాకుండా సమన్వయంతో ముందుకు వెళ్లాలి.



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ధైర్యంగా పరాక్రమంగా నిర్ణయాలు తీసుకుంటారు. కమ్యూనికేషన్ బాగుంటుంది మనసు ప్రశాంతంగా ఉంటుంది. ప్రయాణాలు చేస్తారు. నూతన వృత్తి కొరకు చర్చలు సాగుతాయి ఇంటర్వ్యూల్లో పాల్గొంటారు. మిత్రులు సహకరిస్తారు. కొత్త విషయాలు నేర్చుకుంటారు. వ్యవసాయ అంశముల గురించి ఆలోచిస్తారు. విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. బంధువుల నుంచి ఆహ్వానాలందుకుంటారు. ఖర్చులను నియంత్రించుకోవాలి. స్వగ్రామ సందర్శన మీద ఆసక్తి కలుగుతుంది. ఆధ్యాత్మిక పరమైన ఆలోచనలు విశేషంగా చేస్తారు. వారం మధ్యలో. ఆకస్మికంగా ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ 1వ పాదము

వారం ప్రారంభం సంతానము వ్యక్తిగత అంశాలు లోను మరియు అభివృద్ధి కరంగా ముందుకు వెళుతుంది. మీ పిల్లల విజయాలు మీకు కొంతవరకు ఆనందాన్నిస్తాయి. ఆదాయ విషయాల్లో సంతృప్తిగా ఉన్నప్పటికీ, మాట నిలుపుకునే విషయాలు, ఆకస్మిక ఖర్చులు, రావలసిన ధనం సమయానికి అందవలసిన అంశాలు ఆలస్యం. వారం మధ్యలో భాగస్వామికి నూతన అవకాశాలు. రుణములు తీసుకున్న వారుచెల్లిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం వల్ల ఇతరులతో అపార్థాలకు అవకాశం ఉంది. వ్యక్తిగత అంశములలో వైద్యులను సంప్రదిస్తారు. కమ్యూనికేషన్ బాగుంటుంది.



## మకర రాశి

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారము ప్రారంభములో శారీరక శ్రద్ధ సామర్థ్యము పెంచుకుంటారు. సాంఘిక సంబంధాలు మిత్రుల కలయిక ఆనందాన్నిస్తుంది. తల్లి తండ్రుల ప్రోత్సాహంతో నూతన నిర్ణయాలు. పోటీలలో నెగ్గుతారు. గుర్తింపు గౌరవం పెరుగుతాయ్. మనసు ఉల్లాసంగా ఉంటుంది. ప్రయాణాలు చేస్తారు. వారము మధ్యలో కోపము పెరుగుతుంది. ఉద్వేగాలకి గురివుతారు. మాటలవల్ల ఇబ్బంది అపార్థములు రాకుండా చూసుకోవాలి. స్థిరాస్తి, భూ అంశాలలో కొనుగోలు అమ్మకాలకి అలోచించి నిర్ణయాలుతీసుకోవాలి. భాగస్వామి ఆరోగ్యముపై శ్రద్ధ, జాయింట్ వెంచర్స్ లో జాగ్రత్త అవసరము.



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారము ప్రారంభములో కళాత్మకమైన రచనలు, కొత్త ప్రదేశములు ఆనందాన్నిస్తాయి. సంతాన విద్యాపరముగా ముందుకు వెడతారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ. ఆధ్యాత్మిక సందర్శన కై ఆకస్మిక ధనాన్ని వెచ్చిస్తారు. సోదరి సమానులని కలిసి వారి సలహాలు దీవెనలు తీసుకుంటారు. ఇష్టమైన వస్తువుల కొరకు, ఆత్మీయ వ్యక్తుల కొరకు ఖర్చులు అధికము. అవి సంతృప్తిని ఇస్తాయి వారము మధ్యలో విద్యార్థులకి విద్యపై ఆసక్తి పెంచుకోవాలి. ఉద్వేగములను అదుపు చేసుకోవాలి. సంతానముతో కుటుంబ సభ్యులతో వాగ్వాదములకి దూరము ఉండాలి. ఉపాసన తగ్గుతుంది. వారంతములో పాత ఋణములు చెల్లిస్తారు. ఆరోగ్యము బాగుంటుంది.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారము ప్రారంభము బంధువులను కలుస్తారు. ఆశించిన వార్తలతో ఆనందముగా విద్యార్థులకి బాగుంటుంది. కమ్యూనికేషన్, జర్నలిజం రంగాలలో గుర్తింపు. ఆర్థికముగా, ఉల్లాసముగా ఇష్టమైన కొత్త వస్తువులు కొంటారు. కొత్త సంగతులు తెలుస్తాయి. ధైర్యము పరాక్రమము బాగుంటాయి. వారము మధ్యలో ఇంటి సంబంధ పాత రిపేరులు చేయిస్తారు తల్లి గారితో, తోబుట్టువులతో అభిప్రాయ బేధములు లేకుండా చూసుకువాలి. గృహవాతావరణము కొంత చికాకులు, భూమి, స్థిరాస్తి సంబంధ అంశాలలో ఇబ్బందులు. వారంతములో నూతన పథకములకి ఆలోచనా చేస్తారు.

## సినిమా రివ్యూ




మాస్ లో తిరుగులేని ఫాలోయింగ్ ఉన్న బాలకృష్ణ హీరో. తీసిన ఆరు సినిమాల్లో అపజయమే ఎరుగని అనిల్ రావిపూడి దర్శకుడు. టాప్ చైర్లో ప్రేక్షకులు కూర్చోబెట్టిన శ్రీలీలకు ప్రధాన పాత్ర. ఇంతకన్నా క్రేజీ కాంబో ఏముంటుంది. అందుకే భగవంత్ కేసరి మీద కేవలం అభిమానులే కాక సాధారణ ప్రేక్షకులు కూడా ప్రత్యేక అంచనాలు పెట్టుకున్నారు. అఖండ, వీరసింహారెడ్డి బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లతో ఈసారి హ్యాట్రిక్ ఖాయమనే నమ్మకం ఫ్యాన్స్ లో బలంగా ఉంది. మరి ఐ డోంట్ కేర్ అంటూ వచ్చిన కేసరి మెచ్చుకునేలా ఉన్నాడా

**కథ :**

జైల్లో శిక్ష అనుభవిస్తున్న భగవంత్ కేసరి(బాలకృష్ణ)మంచివాడని గుర్తించిన పోలీస్ అధికారి(శరత్ కుమార్)అతనితో స్నేహం చేస్తాడు. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో కన్ను మూయడంతో జైలర్ కూతురు విజ్జి(శ్రీలీల)ని పెంచే బాధ్యతను భగవంత్ కేసరి తీసుకుని ఆమె తండ్రి కోరిక మేరకు ఆర్మీలో చేర్పించే ప్రయత్నం చేస్తాడు. ఇది జరుగుతున్న క్రమంలో రాజకీయ పలుకుబడి ఉపయోగించి నెంబర్ వన్ గా ఎదగాలని చూస్తున్న బిజినెస్ మెన్ రాహుల్ సంఘ్వి(అర్జున్ రాంపాల్)తో తలపడాల్సి వస్తుంది. ఈ ఇద్దరి మధ్య శత్రుత్వం ఎక్కడ మొదలైంది, కేసరి గతంలో ఏ నేరం మీద జైలుపాలయ్యాడు, చివరికి పగను లక్ష్యాన్ని ఎలా చేరుకున్నాడనేదే స్టోరీ

**విశ్లేషణ**

కొత్త తరం దర్శకులకు సీనియర్ స్టార్ హీరోలకు సూటయ్యేలా కథలను సిద్ధం చేయడం పెద్ద సవాల్ గా మారింది. అందులోనూ బాలయ్య లాంటి వంద సినిమాల అనుభవమున్న నటశిఖరంతో పని చేస్తున్నప్పుడు మాస్ అంశాలకు సంబంధించి అన్ని కొలతలు ఉన్నాయో లేదో చూసుకుంటూనే కొత్తగా ఏదైనా ప్రయత్నించాలి. దర్శకుడు అనిల్ రావిపూడి ఈ విషయంలో కొంచెం తెలివిగానే ఆలోచించాడు. ఏదో రొటీన్ గా అరిగిపోయిన హీరోయిజం పెట్టేసి, హీరోయిన్ తో రెండు పాటలు, విలన్ తో పంచాయితీ లాగా కాకుండా బాలయ్యని సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ తో యాభై ఏళ్ల వయసున్న వాడిగా ప్రెజెంట్ చేయడం దగ్గరే వినూత్నంగా రాసుకున్నాడు. టేకాఫ్ నుంచి తన మార్కులోనే వెళ్ళిపోయిన అనిల్ రావిపూడి పాత్రల ఎస్టాబ్లిష్ మెంట్ తర్వాత ఇంటర్వెల్ దాకా నడిపించిన కాజల్ అగర్వాల్ ట్రాక్, శ్రీలీలకు స్ఫూర్తినిచ్చే సన్నివేశాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కథనం మెల్లగా నడుస్తుంది. రవిశంకర్ ఎంట్రీ తర్వాత తన ఇంటికి వెళ్లి బాలయ్య వార్నింగ్ ఇచ్చే సీన్ బాగా పేలింది. ఇలాంటివి గతంలో చూసినట్టే అనిపించినా ఫ్యాన్స్ కు అవసరమైన గూస్ బంప్స్ ఇవ్వడంలో సక్సెస్ అయ్యింది. అయితే కీలకమైన ఆదిలాబాద్ అడవుల ఫ్లాష్ బ్యాక్ హడావిడిగా జరిగిపోవడం అంతగా కనెక్ట్ కాలేదు. కేసరి పాత్రకు ఇచ్చిన ట్విస్టు ఆల్రెడీ లీకయ్యిందే కానీ దాన్నుంచి ఆశించినంత హై వోల్టేజ్ పండలేదు.

ఇంటర్వెల్ దాకా బండి హెచ్చుతగ్గులకు గురైనా విశ్రాంతి దగ్గర పెట్టిన భారీ యాక్షన్ పోరాటం మాస్ ఫ్లస్ ఫ్యాన్స్ ఏదైతే ఎదురు చూశారో దాన్ని సంపూర్ణంగా నెరవేర్చింది. ఇక్కడ పెట్టిన డైలాగులు, ఫైట్లు, బ్యాక్ గ్రౌండ్ అన్నీ వేటికవే మంచి కిక్ ఇచ్చేలా సాగాయి. ఇక్కడి నుంచి స్క్రీన్ ప్లే పరుగులు పెట్టాలి. అయితే ఎంతసేపూ బాలయ్యని ఎలివేట్ చేయడం మీదే దృష్టి పెట్టిన రావిపూడి రెండో సగంలో పట్టు తప్పుతున్న వైనాన్ని గుర్తించలేదు. అందుకే అర్జున్ రాంపాల్ చాలాసేపు కనిపించకుండా పోతాడు. శ్రీలీల మీద ఎక్కువ లెన్స్ నడిపించి కేసరి, రాహుల్ మధ్య సంఘర్షణను మర్చిపోయేలా చేస్తాడు. ఇవన్నీ ప్రేక్షకుల దృష్టిని ఒక ఫోకస్ మీద ఉంచలేదు.

ఇలాంటి మసాలా ఎంటర్ టైనర్స్‌లో లాజిక్స్ కి చోటు లేకపోయినా మేజిక్ జరగాలి. ముఖ్యమంత్రిని శాశించే రాహుల్‌కి ఆఫ్ట్రాల్ ఒక మంత్రి పిఏని పట్టుకోవడానికి నానా తంటాలు పడటం సినిమాటిక్ లిబర్టీ అని సరిపెట్టుకున్నా దాని చుట్టే మెయిన్ ప్లాట్ ని నడిపించడం వల్ల అందులోని కన్విన్సింగ్ ఫ్యాక్టర్ తగ్గిపోయింది. స్కూల్ కు వెళ్లి ఆడపిల్లలను ఉద్దేశించి బాలయ్య చెప్పే మాటలు హత్తుకునేలా ఉంటాయి. అయితే కథకు కొంత మేర మాత్రమే సంబంధం ఉన్న ఇలాంటి డ్రిడ్స్ ని త్వరగా ముగించాలి. కానీ కొంత నిడివి పెంచడంతో అసలు స్టోరీ సైడ్ ట్రాక్ అయిన ఫీలింగ్ కలుగుతుంది. హెలికాప్టర్లతో జాన్ విజయ్ వచ్చి కేసరికి సహాయం చేసే ఎపిసోడ్స్ లాంటివి ఇంకొన్ని పడాల్సింది.రాహుల్ సంఘ్వితో సంఘర్షణ తాలూకు బేస్ మెంట్ ని బాగానే సెట్ చేసుకున్న అనిల్ రావిపూడి వాళ్లిద్దరి పగలకు కారణమైన గతాన్ని కొంత రొటీన్ గానే నడిపించాడు. పోలీస్ గెటప్ లో బాలయ్యని ఇంకాస్త ప్రత్యేకంగా డిజైన్ చేసి, పటాస్ రేంజ్ హీరోయిజం పండించి ఉంటే కథనం ఎక్కడికో వెళ్లిపోయింది. భావోద్వేగాలకు పెద్ద పీట వేయాలన్న ఉద్దేశంతో సెకండ్ హాఫ్ లో శ్రీలీలకు ట్రైనింగ్ ఇచ్చే వైనం అవసరానికి మించి వెళ్లిపోవడం ఫ్యామిలీ ఆడియన్స్ ని లక్ష్యంగా పెట్టుకున్నదే అయినా బాలయ్య రేంజ్ హీరోతో చేస్తున్నపుడు ఏదైనా తన ద్వారా జరిగితేనే ఆడియన్స్ కన్విన్స్ అవుతారు. ఇలాంటి హెచ్చు తగ్గులు ఫైనల్ ఇంపాక్ట్ మీద ప్రభావం చూపించాయి. భగవంత్ కేసరిలో రొట్ట కామెడీ, ఐటెం సాంగ్ లాంటి మూస ధోరణులకు వెళ్ళకపోవడం అనిల్ రావిపూడి వేసిన మంచి ఎత్తుగడ. బాలయ్య పాత్రలో ఔచిత్యానికి తగ్గట్టు ఎబ్బెట్టు అంశాలకు చోటు ఇవ్వకపోవడం పెద్ద ప్లస్. కార్పొరేట్ స్థాయి అయితేనే పవర్ ఫుల్ గా అనిపిస్తుందన్న సగటు భావన నుంచి బయటికి వచ్చి ఊర మాస్ విలన్లను సృష్టిస్తే ఇలాంటి వాటిలో హీరో యిజం నెక్స్ట్ లెవెల్‌కు వెళ్తుంది. తనకు మళ్ళీ ఎప్పుడో దొరుకుతుందో తెలియని గొప్ప అవకాశాన్ని వీలైనంత బెస్ట్ గా వాడుకునేందుకు అనిల్ రావిపూడి ప్రయత్నించాడు కానీ తాను నడిపిస్తున్న బండి వేగం అరవై కాకుండా ఎనభైలో తీసుకెళ్లి ఉంటే ప్రయాణం ఇంకాస్త మాజాగా ఉండేది

**నటీనటులు**

బాలకృష్ణకు కొత్తగా ఛాలెంజ్ విసిరే పాత్రలు కష్టమే. కమర్షియల్ హీరోగా చేసిన ఎన్నో క్యారెక్టర్లతో పాటు భైరవద్వీపంలో కురూపిగా నుంచి అఖండలో అఘోరా దాకా ఎన్నో చేస్తూ వచ్చారు. తెల్లబడిన గెడ్డం, నల్లని జుత్తుతో పెద్దరికం బాధ్యత తీసుకున్న భగవంత్ కేసరిగా బాలయ్య తన నుంచి ఏం ఆశిస్తున్నారో సంపూర్ణంగా ఇచ్చేశారు. యాక్షన్ సీన్స్‌లో తన మార్కు మిస్ కాకుండానే ఎమోషన్స్‌లో తన బల మెంతో శ్రీలీల కాంబినేషన్ సీన్లలో మళ్ళీ నిరూపించారు. ముఖ్యంగా సాల్ట్ అండ్ పెప్పర్ లుక్కుతో బాలకృష్ణ బెస్ట్ ఇచ్చారు.

చాలా ప్రాధాన్యం ఉన్న విజ్జి పాపగా శ్రీలీల తనకిచ్చిన బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చింది. శిక్షణ తీసుకునే టైంలో ఇచ్చిన ఎక్స్ ప్రెషన్లు, చిచ్చాతో బాండింగ్‌కు సంబంధించిన సీన్లలో హావభావాలు బాగా పలికించింది. కాజల్ అగర్వాల్ మొక్కుబడిగా నిలిచింది. అర్జున్ రాంపాల్ ఫ్రెష్ గా అనిపించాడు. కానీ ఈ తరహా విలనీలు రొటీన్ అయిపోయాయి. రవిశంకర్, జాన్ విజయ్, రఘు బాబు, శ్రీకాంత్ భరత్, మురళీధర్ గౌడ్ తదితరులవి రెగ్యులర్ పాత్రలే. శరత్ కుమార్ కనిపించేది కాసేపే. ఇతర తారాగణం సందర్భానికి తగ్గట్టు కుదిరారు.

**సాంకేతిక వర్గం**

తమన్ పనితనం నేపథ్య సంగీతం పరంగా నిరాశపరచలేదు. రోర్ ఆఫ్ కేసరి పేరుతో ఇచ్చిన థీమ్ పర్ఫెక్ట్‌గా సింక్ అయ్యింది. పాటల విషయంలో ఇంకాస్త శ్రద్ధ తీసుకుని ఉంటే బెస్ట్ ఆల్బమ్ వచ్చేది. విజువల్ గా బాగున్నాయి కానీ ఆడియో వీక్. రామ్ ప్రసాద్ ఛాయాగ్రహణం దర్శకుడు కోరుకున్న గ్రాండియర్ ని, బాలయ్యని బాగా చూపించింది. తమ్మిరాజు ఎడిటింగ్ నీట్ గానే సాగింది. మరీ నిడివి ఎక్కువనిపించే అవకాశం ఇవ్వలేదు. వెంకట్ పోరాటాలు చక్కగా కుదిరాయి. అనిల్ సంభాషణల్లో తెలంగాణ స్లాంగ్ బాగుంది. మునుపటితో పోలిస్తే మెరుపులు తగ్గాయనిపిస్తుంది. షైన్ స్క్రీన్స్ నిర్మాణ విలువల్లో ఎక్కడా రిచ్ నెస్ తగ్గకుండా చూసుకున్నారు.

# పిల్లల్ని కనండి.. చైనా గగ్గోలు!!



నిన్న మొన్నటి వరకు జన చైనాగా ఉన్న డ్రాగన్ కంట్రీ.. ఇప్పుడు జనాభా సంఖ్య ఎంతున్నా ఫర్లేదు.. పిల్లల్ని కనండి అంటూ ఇంటింటి ప్రచారం ప్రారంభించింది. అంతేకాదు.. గర్భ నిరోధకాల్లో ఒకటైన కండోమ్‌ల విక్రయంపై కఠిన చర్యలు చేపట్టింది. మరి దీనికి కారణాలేంటి? చైనా సర్కారు హఠాత్తుగా ఇంత కఠిన చర్యలు తీసుకోవడం ఎందుకు? అనేది ఆసక్తిగా మారింది.

వాస్తవానికి ఈ ఏడాది ఆరంభం వరకు కూడా చైనానే ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశం. ఈ ర్యాంకు ను భారత్ కొట్టేసింది. ఇప్పుడు 140 కోట్ల పైచిలుకు జనాభాతో భారత్ ముందంజలో ఉంది. అయితే.. చైనా ఇప్పుడు కొన్నాళ్లుగా అక్కడి పౌరులను పిల్లల్ని కనండి అంటూ.. గగ్గోలు పెడుతోంది. దీనికి కారణం.. జనాభా విషయంలో భారత దేశం తమను దాటేసినందుకు కాదు.. భవిష్యత్తును తలుచుకుంటే గుండె కరిగిపోతున్నందుకేనట.

ఔను. అత్యధిక జనాభా ఉన్న కారణంగా గతంలో చైనా పాలకులు తీసుకున్న కొన్నినిర్ణయాలు.. జనాభా సంఖ్యను భారీగా కట్టడి చేశాయి. 1980 నుంచి 2015 దాకా ఆ దేశంలో పెళ్లయిన జంటలు ఒక బిడ్డకు మాత్రమే జన్మనివ్వాలనే నిబంధనను ప్రభుత్వం అమలు చేసింది. దీంతో జనాభా అసమతుల్యత పెరిగిపోయింది. ఈ విషయం తెలియగానే ఒక బిడ్డ విధానానికి చైనా స్వస్తి పలికింది. ఈ క్రమంలోనే జనాభా రేటును పెంచేందుకు చైనా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. కొత్తగా పిల్లల ను కనేవారికి ఆర్థిక ప్రోత్సాహకాలు అందజేస్తామని ప్రకటించింది. అయినా ప్రస్తుతానికైతే పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. మరోవైపు.. దేశంలో వృద్ధుల సంఖ్య పెరిగిపోతోంది. 2040 నాటికి చైనాలో 65 శాతం మంది వృద్ధులే ఉండనున్నారని తాజాగా సర్కారు లెక్కలు వేసింది. ఇదే జరిగితే.. తమ దేశ ఆర్థిక వ్యవస్థ తలకిందులు కావడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా చైనా పరిస్థితి డోలాయమానంలోనూ పడనుంది. దీంతో యువత సంఖ్యను 2040 నాటికి పెంచే కీలక చర్యలకు చైనా ప్రభుత్వం నడుం బిగించింది. ఒకప్పుడు ఒక్క బిడ్డే అన్న ప్రభుత్వం ఇప్పుడు ఎంత మందినైనా కనండి అంటూ బిగ్ ఆఫర్ ఇచ్చింది. అంతేకాదు.. కొత్త పెళ్లయిన వారికి పిల్లలు కనడంపై కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. ఉద్యోగులు అయితే.. భారీగా సెలవులు కూడా ఇస్తున్నారు. ఇక, గర్భ నిరోధకాల్లో ఒకటైన కండోమ్‌ల వినియోగంపై ఉక్కుపాదం మోపారు. వాటిని కొనుగోలు చేయాలంటే డాక్టర్ అనుమతి ఉండాలని తాజాగా సర్కారు నిబంధన విధించింది. మొత్తంగా.. చైనాలో ఇప్పుడు బిడ్డలను కనడంపై సర్కారు ప్రత్యేకంగా దృష్టి పెట్టడం ప్రపంచాన్ని ఆశ్చర్య పరుస్తోంది.


సిమ్రాన్ గుప్తా